# కడప-అన్నమయ్య వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

గురువారం 02 జూలై 2026


## రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు భద్రతా ఏర్పాట్లను పటిష్టం చేయాలి..!

### జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి..



**జమ్మలమడుగు,జూలై 01, ప్రభాతవార్త :** ఈ నెల 3న రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నా యుడు జిల్లా పర్యటనలో భా గంగా అన్ని రకాలుగా పటిష్ట మైన భద్రతా ఏర్పాట్లు చేపట్టా లని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించా రు.బుధవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి, డిఐజి కోయా ప్రవీణ్,జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్,జేసీ డా. నిధీమీనా, సబ్ కలెక్టర్ భావన లతో కలిసి.. జమ్మలమడుగు నియోజకవర్గం లోని సున్నపు రాళ్లపల్లె వద్ద జేఎస్ డబ్ల్యూ రాయలసీమ స్టీల్ ప్లాంట్ నిర్మాణ ప్రాంతంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలను, ఏర్పాట్లను పరిశీలించారు.



కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర రవాణా క్రీడ యువజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వివాహ కార్యక్రమానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

# వైద్యుల విధులకు ఆటంకం కలిగించొద్దు

**వారికిచ్చే గౌరవంతో రోగుల ప్రాణాలకు భరోసా**
**గడిచిన రెండేళ్లలో 3 వేల వైద్యుల పోస్టుల భర్తీ**
**జీరో వేకెన్సీ విధానం ద్వారా నిరంతరం పోస్టుల భర్తీ**
**ఐఎంఏ సహకారానికి కృతజ్ఞతలు**
**డాక్టర్స్ డే వేడుకల్లో మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి**



**ప్రొద్దుటూరు అర్బన్,జూలై 1, ప్రభాతవార్త :** సమాజంలో వైద్యులపట్ల గౌరవ భావం పెరగాల్సిన అవసరం ఉందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. ఆరోగ్య పరిస్థితి ఆధారంగా చికిత్స అందించే వైద్యులకు ఆసుపత్రుల్లో తగిన వాతావరణం, భద్రత కల్పిస్తేనే రోగులు సత్వరం కోలుకుంటారని పేర్కొన్నారు. వైద్యులు అందించే ఉత్తమ వైద్య సేవలవల్ల రోగుల కుటుంబాలకు భరోసా లభిస్తోందని తెలిపారు. అటువంటి పవిత్ర వృత్తిలో ఉన్న వైద్యులకు గౌరవం ఇవ్వాల్సిన అవసరం ఉందని, అన్ని స్థాయిల్లోని వారందరూ ఈ విషయాన్ని అర్థం చేసుకోవాలని కోరుతున్నానని పేర్కొన్నారు. ఇటీవల కాలంలో చోటు చేసుక్నుటుకున్న పలు సంఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయన్నారు. వైద్యులతో వాగ్వాదాలు, దూషణలు లకు దిగకుడా గౌరవాన్ని ప్రదర్శించాలని తెలిపారు. భగవంతుడు ప్రాణాలు ఇస్తుంటే.. వాటిని నిలుపుతున్న వైద్యులకు అభినందనలు తెలుపుతున్నానని చెప్పారు. వైద్యులు కూడా వృత్తిపట్ల నిబద్ధత పాటిస్తూ రోగులు, వారి కుటుంబాల్లో ఉండే ఆందోళనను అర్థం చేసుకుంటూ సేవా భావం, మానవతావాదంతో వ్యవహరించాలని కోరారు. గడిచిన 2 సంవత్సరాల్లో కొత్తగా విధుల్లోనికి వచ్చిన 3000 మంది యువ వైద్యులు రోగులకు వైద్య సేవలు అందిస్తూనే పరిశోధనలపై దృష్టి పెట్టాలన్నారు. కడప జిల్లా ప్రొద్దుటూరు పట్టణంలో ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు బాలరాజు, కార్యదర్శి సుభాష్ చంద్రబోస్, స్థానిక పట్టణ అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, వరుణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఉదయం జరిగిన ఖిజాతీయ వైద్యుల దినోత్సవఖి వేడుకల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ గడిచిన రెండు సంవత్సరాల్లో కూటమి ప్రభుత్వం ప్రభుత్వాసుపత్రుల బలోపేతానికి అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకున్నందువల్ల ఓపీలో 18 , ఐపీలో 6.5 చొప్పన వృద్ధి నమోదైందన్నారు. జీరో వెకెన్సీ విధానంలో ప్రభుత్వాసుపత్రుల్లో పారా మెడికల్ కేటగిరిలో అన్ని స్థాయుల్లో కలిపి 12వేల ఖాళీలను అత్యంత పారదర్శకంగా భర్తీ చేసామన్నారు. వైద్యుల ఖాళీల్లో 3వేల వరకు భర్తీ చేసినట్లు తెలిపారు. రోగులకు ప్రభుత్వాసుపత్రుల్లో ఉన్నత వైద్య అందించడంలో కూటమి ప్రభుత్వం రాజీ పడడంలేదని స్పష్టంచేశారు. ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ఒక్కో యూజీ, పీజీ విద్యార్థిపై అన్ని రకాలుగా కలిపి సుమారు రెండు కోట్ల వరకు ప్రభుత్వ వ్యయం చేస్తోందని చెప్పారు.

**వ్యాధులు రాకముందే..!**

వ్యాధులు వచ్చిన అనంతరం చికిత్స అందించే సంప్రదాయక విధానం నుంచి వాటి నివారణకు ప్రాథమిక దశలోనే అవసరమైన చర్యలు (రియాక్టీవ్ నుంచి ప్రెవేంటివ్ దిశగా) తీసుకునే విధానానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనల నుంచి ఉద్భవించిన సంజీవని పథకం ద్వారా ముందస్తు స్క్రీనింగ్ పరీక్షలతో పౌరుల ఆరోగ్య రికార్డులను తయారుచేస్తున్నామని తెలిపారు. ఇటీవల ఢిల్లీలో జరిగిన సదస్సులో గేమ్ చేంజర్ గా మారబోతున్న సంజీవని పథకం గురించి పొరుగు రాష్ట్రాల మంత్రులు, అధికారులు ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారని తెలిపారు. జీవనశైలి వ్యాధులను ప్రాథమిక దశలోనే గుర్తించేందుకు ఎన్సీడీ04 (సర్వే) ద్వారా ఇంటింటికి వెళ్లి రొమ్ము, సర్వైకల్, ఓరల్, ఇతర స్క్రీనింగ్ పరీక్షలను వైద్య సిబ్బంది చేస్తున్నారని తెలిపారు. క్యాన్సర్ కారణంగా అమ్మ, సోదరిలను కోల్పోయిన తాను ఆ కేసులు తగ్గించేందుకు కృషి చేస్తున్నానన్నారు. గుంటూరు జీజీహెచ్ పెట్ సీటీ స్కాన్ సౌకర్యాన్ని కూడా ఉచితంగా కల్పించామన్నారు. కర్నూలులోని క్యాన్సర్ సెంటర్‌ను స్టేట్ సెంటర్‌గా గుర్తించి అభివృద్ధి చేస్తున్నామన్నారు. విశాఖ, కాకినాడ, ఇతరచోట్ల కూడా క్యాన్సర్ సేవలను విస్తృతం చేస్తున్నామని తెలిపారు. గోల్డెన్ అవర్లో గుండెపోటు వచ్చిన వారికి (స్టెమీ పథకం ద్వారా) ఉచితంగా రూ. 40వేల ఇంజక్షన్ (టెనెక్ట్ ప్లస్)ను ఇస్తూ 93 మంది (సుమారు 5,020 మంది)ని ప్రాణాపాయ పరిస్థితుల నుంచి కాపాడినట్లు తెలిపారు. సదరం ద్వారా 21 రకాల సర్టిఫికెట్స్ జారీ చేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం చేబడుతున్న అభివృద్ధి చర్యలకు ఐఎంఏ అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు.

**సరళీకృతం చేయాలి...!**

ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు బాలరాజు, కార్యదర్శి చంద్రబోస్ మాట్లాడుతూ ప్రైవేటు ఆసుపత్రుల నిర్వహణకు అవరోధగా ఉన్న నియమ నిబంధనలు (ఫైర్ సెఫ్టీ ఎన్ఓసి, ఇతర)ను సరళీకృతం చేయాలని తెలిపారు. లేకుంటే సింగిల్ క్లినిక్కులను నిర్వహించడం భవిష్యత్తులో మరింత కష్టమవుతుందని ..మిగతా 2వ పేజీలో

### రాయచోటిని పరిశుభ్రమైన పట్టణంగా తీర్చి దిద్దుటకు ప్రతి

# ఒక్కరూ భాగస్వాములు కావాలి

### మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**రాయచోటి జులై 1, ప్రభాతవార్త :** బుధవారం రోజున అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో పరిశుభ్ర రాయచోటి దిశగా మరో ముందడుగు వేసి10 చెత్త సేకరణ ఆటోలను రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. మంత్రి ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజారోగ్య పరిరక్షణ కోసం రాయచోటి ని పరిశుభ్రమైన పట్టణంగా తీర్చిదిద్దుటకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.పట్టణ పరిశుభ్రతను మరింత మెరుగుపరిచే లక్ష్యంతో ప్రజారోగ్య పరిరక్షణలో పరిశుభ్రమైన పరిసరాలు ఎంతో కీలకమని, పట్టణాన్ని స్వచ్ఛంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని అన్నారు. ప్రభుత్వం ఆధునిక పారిశుధ్య సౌకర్యాల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి, మున్సిపల్ సిబ్బంది, తెలుగుదేశం పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు,మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయాలి



సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న జగన్మోహన్ రాజు

**రాజంపేట, జూలై 1, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, ఒక ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,కేంద్ర మంత్రుల పర్యటను విజయవంతం చేయాలని టిడిపి అసెంబ్లీ ఇన్చార్జ్ జగన్మోహన్ రాజు పిలుపునిచ్చారు.మంగళవారం ఓబులవారిపల్లె మండలం ముక్కావారి పల్లెలో సీఎం పర్యటన ఏర్పాట్లను పార్టీ నాయకులు విశ్వనాథ నాయుడు, కేకే చౌదరితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్ర నాయకుల పర్యటనను విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులు విషయాలని కోరారు. దేశ వ్యాప్తంగా నూతన విధానాలతో ప్రారంభించనున్న ఉపాధి హామీ పథకం పనులు రాష్ట్రంలో అందులోనూ మన ఉమ్మడి కడప జిల్లాలో ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ గన్నే సుబ్బనరసయ్య నాయుడు, తెలుగు యువతమాజీ రాష్ట్ర కార్యదర్శి ఇడిమడకల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మైనర్ బాలికపై అసభ్య ప్రవర్తన కేసులో హెడ్‌మాస్టర్‌కు ఐదేళ్ల జైలు శిక్ష

**పులివెందుల ప్రత్యేక పోక్సో కోర్టు తీర్పు**
**రూ.5 వేల జరిమానా విధింపు**
**పోలీసుల దర్యాప్తు, ప్రాసిక్యూషన్ వాదనలతో నేరం రుజువు**



**పులివెందుల, జులై 1, ప్రభాతవార్త :** పాఠశాలలో చదువుతున్న మైనర్ బాలికపై అసభ్యంగా ప్రవర్తించిన కేసులో పాఠశాల ప్రధానోపాధ్యాయుడికి పులివెందుల ప్రత్యేక పోక్సో కోర్టు ఐదేళ్ల సాధారణ జైలు శిక్ష విధించింది. వివరాల్లోకి వెళితే పులివెందుల పట్టణంలోని రవీంద్రనాథ ఉన్నత పాఠశాలలో 2019 డిసెంబర్ 2న మధ్యాహ్నం సమయంలో 13 సంవత్సరాల బాలికపై అప్పటి ప్రధానోపాధ్యాయుడు ఇస్లావత్ కృష్ణ నాయక్ అసభ్యంగా ప్రవర్తించి, కొట్టి, అవమానకరంగా మాట్లాడినట్లు ఫిర్యాదు అందింది. బాధిత బాలిక ఫిర్యాదు మేరకు పులివెందుల పట్టణ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. పోలీసులు వెంటనే దర్యాప్తు చేపట్టి 2019 డిసెంబర్ 4న నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. అనంతరం దర్యాప్తు పూర్తి చేసి న్యాయస్థానంలో అభియోగ పత్రం దాఖలు చేశారు.ఈ కేసును విచారించిన కడపలోని బాలలపై లైంగిక నేరాల విచారణ ప్రత్యేక న్యాయస్థానం న్యాయమూర్తి సాక్షదారాలను పరిశీలించి నిందితుడిపై నేరం రుజువైనట్లు నిర్ధారించారు. దీంతో వివిధ సెక్షన్ల కింద శిక్షలు విధిస్తూ అన్ని శిక్షలు ఒకేసారి అమలు కావాలని ఆదేశించారు.నిందితుడికి మొత్తం ఐదేళ్ల సాధారణ జైలు శిక్షతో పాటు రూ.5 వేల జరిమానా విధించారు. జరిమానా చెల్లించినట్లు అధికారులు తెలిపారు.ఈ కేసులో పులివెందుల పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కె. శ్రీరామ్ దర్యాప్తు నిర్వహించి, ..మిగతా 2వ పేజీలో



బద్వేల్‌లో డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

## ఘోర రోడ్డు ప్రమాదం



**భార్యాభర్తలు దుర్మరణం**

**వేంపల్లి, జూలై 01 ప్రభాతవార్త,** కడప జిల్లా వేంపల్లి మండలం తాళ్లపల్లి సమీ పంలో బుధవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. అదుపుతప్పిన లారీ రోడ్డుపై ఉన్న వ్యక్తులపైకి దూసుకెళ్లడంతో భార్యాభర్తలు అక్కడికక్కడే మృతి చెందారు.మృతులను వెంకట శేషు, మురళిగా గుర్తించారు. లారీ ఢీకొట్టిన తీవ్రతకు ఇద్దరి మృతదేహాలు నుజ్జునుజ్జయ్యాయి.ప్రమాద సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ..మిగతా 2వ పేజీలో

### జనసేన నేత తుడిమెళ్ళ మురళీకృష్ణకు రాష్ట్ర ఫుడ్ అండ్ సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ పదవి



**బద్వేల్, జూలై 1, ప్రభాతవార్త:** బద్వేల్ నియోజకవర్గానికి చెందిన జనసేన పార్టీ నాయకుడు తుడిమెళ్ళ మురళీకృష్ణను ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫుడ్ అండ్ సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు (జీవో) జారీ చేసింది. గత పదేళ్లుగా జనసేన ..మిగతా 2వ పేజీలో

# అంతర్ రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

**పరారీలో ముఠా నాయకుడు దేవరకొండ రమేష్**
**రెండు కార్లు ఒక మోటార్ బైక్ రూ. 5 లక్షల20వేలు నగదు స్వాధీనం**



**రాజుపాలెం, జులై 1, ప్రభాతవార్త.** రాజుపాలెం పోలీస్ స్టేషన్ లో బుధవారం అంతర్ రాష్ట్ర దొంగల ముఠా సభ్యులు ఎరుకల శ్రీనివాసులు, ఎరుకల నరేష్‌లను ప్రొద్దుటూరు ఏఎస్పి. విభూకృష్ణ అరెస్టు చూపిస్తూ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయలసీమ వ్యాప్తంగా పలు ప్రాంతాలలో గొర్రెలు, పొట్టేళ్లు ను దొంగతనం చేస్తూ విలాసవంతమైన జీవితంనకు అలవాటు పడిన అంతర్ రాష్ట్ర దొంగల ముఠా సభ్యులు కొందరు దేవరకొండ రమేష్ నాయకత్వంలో అనేక దొంగతనాలకు పాల్పడినట్లు, ఈ దొంగల ముఠా నుండి ఇప్పటివరకు ఐదుగురిని అరెస్టు చేసినట్లు, ఈరోజు మరో ఇద్దరిని అరెస్టు చేసినట్లు ఏఎస్పి తెలిపారు. ఈ దొంగల ముఠా గత ఏడాది నుండి ప్రొద్దుటూరు రాజుపాలెం పరిసర ప్రాంతాలలో అనేకమార్లు దొంగతనాలకు పాల్పడి గొర్రెలను పొట్టేలును దొంగతనం చేసిన సందర్భంగా వారి వద్ద నుండి ఒక మహీంద్రా కారు, ఒక బోలోరో వాహనం, ఒక పల్సర్ మోటార్ బైక్, రూ 5 లక్షల20వేలు నగదును స్వాధీనం చేసుకున్నట్లు విలేకరుల సమావేశంలో ఏ ఎస్ పి తెలిపారు. మే 24వ తేదీన మండల పరిధిలోని వెంగళాయపల్లి గ్రామంలో ఓ రైతుకు సంబంధించిన 18 పొట్టేళ్ల ..మిగతా 2వ పేజీలో

## మా ప్రాణాలును మా పంటలను కాపాడండి మహా ప్రభు



**సుండుపల్లె, జులై 01,ప్రభాతవార్త :** మండలం పరిధిలో ముడుంపాడు గ్రామం లోని నగిరి, శివరాంపురం, ఆరోగ్యపురం, ఎంజెఆర్ కాలనీ మరియు మాచ్చిరెడ్డిగారిపల్లి పంచాయతీ లోని కటారుముడుకు పరిసర ప్రాంతాలలో గత వారం రోజులనుండి పంటల పైన రైతుల పైన గజరాజుల దాడి జరుగుతున్న విషయం తెలిసిందే మంగళవారం రాత్రి మళ్ళీ పంట పొలాల పైన దాడి చేసి పైపులను పీకి వేశాయని పంటను త్రోక్కి వేసి నష్టం చేకూర్చడం జరిగిందని జిల్లా ఉత్తమ ఆదర్శ రైతు ఎపిసిఆర్‌పిఎఫ్ రాయలసీమ జోన్ అగ్రికల్చర్ అధ్యక్షులు ఏం. అమృనాయక్ మరియు రైతులు తెలియజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ప్రాణాలు చేతిలో పెట్టుకొని బ్రతుకుతున్నామని వారు తెలియజేసారు. రైతుల పంటలపై ఏనుగుల భీమత్వం పంటల నష్టం, ముల్ల కంచ రాళ్ల పగలగొట్టడం, పంపుసెట్లు మోటార్ పంపులు ధ్వంసం చేయడం మామిడి చెట్లు కొమ్మలించడం, టెంకాయలు చెట్లుకిందికి తోసేయడం, ఇలాంటి మరెన్నో నష్టాలు చేసి గత మూడు నాలుగు రోజుల ఏనుగుల నష్టము చేస్తూనే ఉన్నాయని వారు వాపోయారు.ఫారెస్ట్ ..మిగతా 2వ పేజీలో




# అంతర్ రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

మొదటి పేజీ తరువాయి

దొంగతనం జరగడం ఈ విషయమై పోలీస్ స్టేషన్లో కేసు నమోదు కావడం, దీనికి ముందు మార్చి నెల 30వ తేదీన రామచంద్రపురం గ్రామంలో 20 పొట్టేలు దొంగతనాన్ని గురి కావటం పైన ఏఎస్‌పి విభూ కృష్ణ ఆదేశాలతో రూరల్ సీఐ నాగభూషణం ఆధ్వర్యంలో ఎస్సై ప్రణయ్ కుమార్ రెడ్డి పోలీస్ సిబ్బంది నిఘాను పెంచి ప్రత్యేక దర్యాప్తు బృందంగా ఏర్పడి సాంకేతిక ఆధారాలతో, సీసీ ఫుటేజీలతో, విశ్వసనీయ సమాచారంతో దర్యాప్తులో పురోగతి సాధించి బనగానపల్లెకు చెందిన దేవర కొండ రమేష్ నాయకత్వంలో దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర ముఠాను గుర్తించి పాణ్యం నకు చెందిన దేవరకొండ సురేంద్ర, దేవర కొండ గణేష్‌లను జూన్ 12న అరెస్టు చేసినట్లు, చాగలమర్రి కి చెందిన శ్రీరాముల చిన్న వెంకటేష్, పసుపులేటి బాబు లతోపాటు పగిడాల చరణ్ అనే మైనర్ బాలుడిని కూడా జూన్ 15వ తేదీన అరెస్టు చేసినట్లు తెలిపారు. జూలై ఒకటో తేదీన ప్రస్తుతం అరెస్టు చూపుతున్న ఈ ఇద్దరు దొంగలను అరెస్టు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ అంతరాష్ట్ర దొంగల ముఠా చాలా ప్రమాదకరమైందని రెక్కీలు నిర్వహించి రాత్రి వేళల్లో సెల్ ఫోన్ వాడకుండా, దగ్గర ఉంచుకోకుండా చాకచక్యంగా దొంగతనాలు పాల్పడుతూ పొట్టేళ్లను గొర్రెలను కార్లల్లో కుక్కి ఎత్తుకెళ్లావారని వాటిని మార్కెట్లల్లో, సంతల్లో అమ్ముకొని సొమ్ము చేసుకునే వారిని తెలిపారు. పేరు మోసిన ఈ దొంగల ముఠా నాయకున్ని త్వరలోనే అరెస్టు చేస్తామని ఆయన తెలిపారు. అరెస్ట్ అయిన దొంగలను విచారించగా గత ఏడాది నవంబర్ 2వ తేదీన అరకటవేముల గ్రామంలో 3 పొట్టేలు, ఈ ఏడాది మార్చి 12న ఎర్రగుంట్ల మండలం పోట్లదుర్తి లో 12 పొట్టేళ్లను, మార్చి 14వ తేదీన ప్రొద్దుటూరు మండలం గోపారం గ్రామంలో 13 పొట్టేలు, మార్చి 30వ తేదీన రామచంద్రాపురంలో 20 గొర్రెలు పొట్టేలు, మే 24వ తేదీన వెంగళయపల్లి గ్రామంలో 18 గొర్రెలు పొట్టేలు దొంగతనాలకు ఈ దొంగల ముఠా పాల్పడినట్లు తేలిందని వీటి పైన కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ దొంగలించబడిన గొర్రెలు పొట్టేలను కొనుగోలు చేసిన వారి పైన కూడా నిఘా ఉంచి పాత కేసుల ఆధారంగా వారిని కూడా విచారిస్తామని తెలిపారు. ఎక్కడ ఏ చిన్న దొంగతనం జరిగిన పోలీస్ స్టేషన్ వచ్చి ఫిర్యాదు చేయాలని ఆయన తెలిపారు. అంతరాష్ట్ర దొంగల ముఠాను అరెస్టు చేయడంలో సిఐ నాగభూషణం ఎస్సై ప్రణయ్ కుమార్ రెడ్డి పోలీస్ సిబ్బందిని ఏఎస్పీ అభినందించారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



గాలివీడు, జూలై1, ప్రభాతవార్త

సహకార వారోత్సవాల్లో భాగంగా గాలివీడు మండల కేంద్రంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. గాలివీడు మరియు నూలువీడు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం వారి ఆధ్వర్యంలోఈ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. స్థానిక ప్రజలు సంఘం సభ్యులు మరియు వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు పాల్గొన్నారు. ముఖ్యంగా బి, షుగర్, నరాల బలహీనత, గుండె జబ్బులు, జ్వరాలు, తదితర వ్యాధులకు సంబంధించి వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించారు. నిజమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు హేమ కుమార్ రెడ్డి, సహకార సంఘం అధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, బ్రాంచ్ మేనేజర్ స్వాతి, సూపర్వైజర్ కదిరి రెడ్డి ప్రసాద్, సీఈవోలు ఆంజనేయ రెడ్డి, ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జులై ఆగస్టు నెలలో వెలిగల్లులో చేపల వేట నిషేధం

గాలివీడు. జూలై 1, ప్రభాతవార్త

జూలై,ఆగస్టు నెలలో వెలిగెళ్ళు ప్రాజెక్టులు చేపల వేట పూర్తిగా నిషేధించబడినదని ఫిషర్ మాన్ ఆంజనేయులు నాయక్ తెలిపారు. ఈ రెండు నెలలో చేపలు గుడ్లు పెట్టి మరియు వాటి పునరుత్పత్తి జరిగే అత్యంత ముఖ్యమైన సమయం అని కావున ఈ కాలం వరకు చేపలను ఎవరు పట్టరాదని పేర్కొన్నారు. ఎవరైనా ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి చేపల వేట కొనసాగించినట్లు అయితే వారిపైన చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని పేర్కొన్నారు.

# చోరీ కేసులో నిందితుడి అరెస్ట్

### 60 గ్రాముల బంగారం, ఈవీ స్కూటర్ స్వాధీనం



మదనపల్లె క్రైం, జూలై 1, ప్రభాతవార్త:

చోరీ కేసులో నిందితుల్ని అరెస్ట్ చేసి రిమాండుకు తరలించినట్లు జిల్లా ఏఎస్పి వెంకటాద్రి తెలిపారు. ఎస్పీ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కథనం ప్రకారం అన్నమయ్య జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, మదనపల్లి 2 టౌన్ సీఐ మహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో ఎస్.ఐ. వి. నాగేశ్వరరావు, పోలీస్ సిబ్బం ది బుధవారం ఉదయం మదనపల్లి టౌన్ నూతన బైపాస్ రోడ్డులోని రాయల్ వుడ్ ఫర్నిచర్ షాప్ సమీపంలో వాహనాల తనిఖీలు చేపట్టారు. ఆ సమ యంలో తట్టావారిపల్లి సర్కిల్ వైపు నుండి అన్నమయ్య సర్కిల్ వైపుకు ఒక వ్యక్తి ఎలక్ట్రిక్ స్కూటర్‌పై వస్తూ, పోలీసులను చూసి కంగారుపడి, స్కూటర్ వెనక్కి తిప్పుకుని పారిపోవడానికి ప్రయత్నించగా, అప్రమత్తమైన పోలీసులు అతడిని వెంబడించి పట్టుకున్నారు. పోలీసుల విచారణలో పట్టుబడిన వ్యక్తి గుర్రంకొండ మండలం, రామాపురం గ్రామానికి చెందిన నల్లన గారి నాగరాజు (30) అని, అతడు సెంటరింగ్, ప్లంబింగ్ పనులు చేసుకుంటూ ఉంటాడని తెలిసిందన్నారు. నిందితుడు నాగరాజును క్షుణ్ణంగా విచారించగా, తాను ఒక ఇంట్లో దొంగతనం చేసినట్లు అంగీకరించాడు. అతని వద్ద నుంచి సుమారు 60 గ్రాముల బరువుగల బంగారు ఆభరణాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీటితో పాటు దొంగతనానికి ఉపయోగించిన టీవీఎస్ ఐక్యూబ్ ఎలక్ట్రిక్ స్కూటర్‌ను కూడా స్వాధీనం చేసుకున్నామని ఏఎస్పీ తెలిపారు. ఈ చోరీకి సంబంధించి మదనపల్లి 2 టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామన్నారు. నిందితుడిని పట్టుకున్న పోలీస్ సిబ్బందిని ఏఎస్పి అభినందించారు.

## వైద్యుల విధులకు ఆటంకం కలిగించొద్దు

మొదటి పేజీ తరువాయి

ఆందోళనను వ్యక్తవచ్చేశారు. ఐఎంఏ ప్రతినిధులు వినోద్ కుమార్, వరుణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రొద్దుటూరు వాసిగా ఉన్న మంత్రి సత్యకుమార్ నేతృత్వంలో వైద్య ఆరోగ్య శాఖలో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకున్నాయన్నారు. డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ జాయింట్ కమిషనర్ రమేష్ నాథ్ మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల వల్ల సెకండరీ ఆసుపత్రు ల్లో సంక్లిష్ట శస్త్ర చికిత్సలను సైతం వైద్యులు చేయగలుగుతున్నారని చెప్పారు. కార్యక్రమంలో పలువురు సీనియర్ వైద్యుల సేవలను కీర్తిస్తూ మంత్రి వారిని సత్కరించారు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. సీనియర్ వైద్యులు ఎస్కెవి ప్రసాద్ రెడ్డి, గిరిధర్,స్వరూప్ కుమార్ రెడ్డి, సువర్ణ సేవలను కీర్తిస్తూ మంత్రి వారిని సత్కరించారు. కార్యక్రమంలో పాల్గొనేందుకు భారీ సంఖ్యలో వచ్చిన వారిని మంత్రి ఆప్యాయంగా పలకరించారు. ప్రొద్దుటూరుకు చెందిన మంత్రి సత్యకుమార్ ఇక్కడే (ప్రొద్దుటూరు) డాక్టర్స్ డే నిర్వహించడం పట్ల వక్తలు తమ ప్రసంగాల ద్వారా కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రతి ఒక్కరూ రెండు మొక్కలు నాటి సంరక్షించాలి

### ఎమ్మెల్యే షాజహాన్‌బాషా



మదనపల్లె, జులై 1 ప్రభాతవార్త :

ప్రతి ఒక్కరూ రెండు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. పట్టణ సమీపంలోని పుంగనూరు రోడ్డు బసినికొండ నగరవనంలో బుధవారం అటవీశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 9చోట్ల ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వర్చువల్ పద్ధతిలో నగరవనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నగరవనంలో మొక్కలు నాటి నీళ్ళు పోశారు. అనంతరం డిప్యూటి సిఎం వర్చువల్ ద్వారా ప్రారంభించిన మదనపల్లె నగరవనాన్ని ఎమ్మెల్యే చేతులమీదుగా శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పర్యావరణానికి పెద్దపీట వేసి రాష్ట్ర వ్యాప్తంగా నగరవణాలను ప్రారంభించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగానే మదనపల్లె నగరవనాన్ని తాను ప్రారంభించడం జరిగిందన్నారు. విద్యార్థులు, చిన్నారులు తమకు అనుకూలమైన ప్రాంతాల్లో రెండు మొక్కలు నాటి పెంచాలని సూచించారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి మొక్కలు నాటేందుకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందతన్నారు. తొలుత ఎమ్మెల్యే పట్టణంలో ఎన్‌టిఆర్ భరోసా ఫించన్‌లను లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రమీళ, అటవీశాఖ అధికారులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలి

### జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్



మదనపల్లె, జులై 1 ప్రభాతవార్త :

జిల్లాలోని రెవెన్యూసమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ నిశాంత్‌కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్‌హాలులో రాష్ట్ర సచివాలయం నుంచి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్, సిసిఎల్ఏ జయలక్ష్మిలు జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ శివనారాయణశర్మ, డిఆర్ఏలు చంద్రశేఖర్‌రెడ్డిలు పాల్గొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో రీసర్వే, పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ 22-ఏ భూముల సమస్యల పరిష్కారం, మ్యావనల్ రెవెన్యూ రికార్డుల డిజిలైటేషన్, అటవీభూములకు సంబంధించి అంశాలపై సమీక్ష నిర్వహించారు. జిల్లాల వారీగా పురోగతిని సమీక్షిస్తూ పెండింగ్‌లోని అంశాలను నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. రీ సర్వే వేగవంతం చేసి భూ సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. వీడియో కాన్సరెన్స్ అనంతరం కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో జిల్లా పరిస్థితిపై సమీక్షించారు.ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

## జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా జీవనశైలి వ్యాధులపై అవగాహన సదస్సు

పీలేరు జూలై 1 ప్రభాతవార్త:

జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని పీలేరులోని సియన్ ఆర్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు "జీవనశైలి వ్యాధులు – నివారణే ఉత్తమ చికిత్స" అనే అంశంపై ఇండియన్ మెడికల్ అసోసియేషన్, పీలేరు సహకారంతో ప్రముఖ వైద్యులచే ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డా. ఆర్. రాజాసాబ్, అధ్యక్షులు మాట్లాడుతూ, ఆధునిక జీవనశైలిలో ఆహారపు అలవాట్లు, శారీరక శ్రమ తగ్గిపోవడం, అధిక ఒత్తిడి కారణంగా మధుమేహం, రక్తపోటు, ఊబకాయం, గుండె సంబంధిత వ్యాధులు యువతలో వేగంగా పెరుగుతున్నాయని తెలిపారు. సమతుల్య ఆహారం, ప్రతిరోజూ వ్యాయామం, తగిన నిద్ర, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా ఈ వ్యాధులను చాలావరకు నివారించవచ్చని పేర్కొన్నారు. డా. ఎం. చంద్రశేఖర్ నాయక్, కార్యదర్శి, మాట్లాడుతూ, "నివారణ చికిత్స కంటే గొప్పది" అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని అన్నారు. డా. పి. చంద్రశేఖర్, మెడికల్ సూపరింటెండెంట్, ఏరియా హాస్పిటల్, పీలేరు మాట్లాడుతూ, విద్యార్థి దశలో ఏర్పడే మంచి అలవాట్లే జీవితాంతం ఆరోగ్యానికి బలమైన పునాదిగా నిలుస్తాయని అన్నారు. డా. ఎం. నాగవేణి, సివిల్ సర్జన్ స్పెషలిస్ట్ మాట్లాడుతూ, సరైన పోషకాహారం, మానసిక ప్రశాంతత, తగిన నిద్ర, యోగా, ధ్యానం వంటి అలవాట్లు జీవనశైలి వ్యాధుల నివారణకు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. డా. టి. జె. రమ్య, సివిల్ అసిస్టెంట్ సర్జన్ మాట్లాడుతూ, ఫాస్ట్ ఫుడ్, శీతల పానీయాలు, అధిక చక్కెర, అధిక ఉప్పు వినియోగాన్ని తగ్గించి, ప్రతిరోజూ కనీసం 30-45 నిమిషాలు వ్యాయామం చేయాలని సూచించారు. డా. వి. రామ్‌మోహన్ రెడ్డి, దంత వైద్య నిపుణులు, సాయి డెంటల్ హాస్పిటల్, పీలేరు మాట్లాడుతూ, నోటి ఆరోగ్యం మొత్తం శరీర ఆరోగ్యానికి అద్దం పడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా సియన్ఆర్




డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ విజయ్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా సమాజ ఆరోగ్య పరిరక్షణకు నిరంతరం సేవలందిస్తున్న వైద్యులకు కళాశాల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా విద్యార్థుల సమగ్ర వికాసం కోసం ఇటువంటి సామాజిక, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలను కళాశాలలో నిరంతరం నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం విద్యార్థులు వైద్యులను ఆరోగ్యానికి సంబంధించిన పలు ప్రశ్నలు అడిగి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. జీవనశైలి వ్యాధుల నివారణపై వైద్యులు అందించిన సూచనలు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో డా. ఆర్. రాజాసాబ్, డా. ఎం. చంద్రశేఖర్ నాయక్, డా. పి. చంద్రశేఖర్, డా. ఎం. నాగవేణి, డా. టి. జె. రమ్య, డా. ఎస్. జంషీర్, డా. వి. రామ్‌మోహన్ రెడ్డి, లయన్ సి. సురేంద్ర రెడ్డి (కార్యదర్శి), లయన్ పి.వి. రమణ (కోశాధికారి), లయన్స్ క్లబ్ బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ మహేష్, సత్య మూర్తి, సురేంద్రనాథ్ రెడ్డి, కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించిన సియన్ఆర్ డిగ్రీ కళాశాల యాజమాన్యాన్ని, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పీలేరు ప్రతినిధులను, ఏరియా హాస్పిటల్ మరియు సాయి డెంటల్ హాస్పిటల్ వైద్య బృందాన్ని పలువురు అభినందించారు.

# సహకార వారోత్సవాల్లో భాగంగా ఉచిత వైద్య శిబిరం

రాయచోటి జూలై 1 ప్రభాతవార్త :

సహకార వారోత్సవాల్లో భాగంగా నిర్వాహకులు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. సహకార వారోత్సవాలు (29062026 నుండి 06 072026 వరకు) సందర్భంగా గొర్లముదివీడు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం తరపున మాధవరం.2 గ్రామ సచివాలయం పరిధిలోని దిగువ కంచర పల్లె ప్రాథమిక పాఠశాల నందు ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. గొర్లముదివీడు శితిదిళీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ మెడికల్ క్యాంప్‌లో సంఘ చైర్మన్ పోలు రంగా రెడ్డి,షేక్ జిలాన్ భాష ,బండపల్లి బసయ్య, రాయచోటి సబ్‌డివిజనల్ సహకార అధికారి ఎస్.ఎం.డి. హబీబుల్లా, గొర్లముదివీడు పిఎసిఎస్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి కె వీరశేఖర్ రాజు పిఎసిఎస్, సంఘ సభ్యులకు మరియు గ్రామస్థులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వైద్య సలహాలు మరియు మందులు అందజేశారు. ఈ సందర్భంగా సహకార సంఘాల ద్వారా రైతుల సంక్షేమం కోసం చేపడుతున్న సేవలను కొనియాడుతూ, భవిష్యత్తులో కూడా ఇటువంటి ఆరోగ్య శిబిరాలు నిర్వహించి గ్రామీణ ప్రజలకు అవసరమైన వైద్య సలహాలు మరియు మందులు అందజేశారు.భవిష్యత్తులో కూడా



ఇటువంటి ఆరోగ్య శిబిరాలు నిర్వహించి గ్రామీణ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ సిబ్బంది వి రాఘవేంద్ర రెడ్డి, నిమ్మ సాయి పవన్,మదన వేణి,యండపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ డి.శారదా, మహిళా హెల్త్ సూపర్వైజర్ యం.హేమలత, మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్ యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి, ఏయన్యం వి.నాగరత్న, యం.యల్.హెచ్.పి షేక్ సహనాజ్, ఆశా కార్యకర్తలు రేణుక,కె.గీతరాణి స్థానిక రైతులు , సంఘ సభ్యులకు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## విశాఖ స్టీల్‌ప్లాంట్ బాధితులకు న్యాయం చేయాలి

### ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి




మదనపల్లె, జులై 1 ప్రభాతవార్త :

విశాఖ స్టీల్ ప్లాంటులో జరిగిన ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన కార్మిక కుటుంబాలకు ఒకొక్క కుటంబానికి కోటి నష్టపరిహారం చెల్లించి ఒక్కరికి శాశ్విత ఉద్యోగం కల్పించాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ డిమాండ్ చేశారు. జులై 3న కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ వద్ద జరిగే నిరసనల్లో పాల్గొని విజయవంతం చేయాలని ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదంలో గాయపడిన కార్మికులకు రూ.50 లక్షలు చెల్లించాలన్నారు. ప్రమాదంపై హైకోర్టు రిటైర్డు నాయమూర్తితో న్యాయవిచారణ జరిపి బాధితులకు న్యాయం జరగాలన్నారు.

# కాపాడండి మహా ప్రభు

మొదటి పేజీ తరువాయి



అధికారులు కూడా వారు వంతు సహాయం చేస్తూనే ఉన్నారు కానీ ఏనుగులు ఇక్కడ వదిలి వెళ్లట్లేదు,వాటి పైన దృష్టి పెట్టి ప్రభుత్వం వారు దూరంగా తోలుటకు ఏదైనా మార్గాలు అన్వేషంచాని ప్రభుత్వాన్ని వేడుకొన్నారు. మరియు నష్టపోయిన రైతులకి అధికారులు పరిశీలించి నష్ట అంచనా వేసి రైతులు వారిగా నష్టపరిహారం చెల్లించాలని కోరుకొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను వృద్ధులకు వరం

లక్కిరెడ్డిపల్లి, జూలై 1, ప్రభాతవార్త

ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు వృద్ధులకు వరం లాంటిదని రాష్ట్ర అటవీశాఖ కార్పొరేషన్ డైరెక్టర్ రెడ్డి యాదవ్ మండల టిడిపి అధ్యక్షుడు యనమల మదన మోహన్ డిసిసిబి మాజీ డైరెక్టర్ పోలిరెడ్డి సుబ్బారెడ్డి మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్ఎండి షఫినాయక్‌లు పేర్కొన్నారు బుధవారం వృద్ధులకు వితంతువులకు వికలాంగులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ వెంకటరామరాజు, చెల్లు చంద్ర షేర్ల సుధాకర్ అసెంబ్లీ ని యోజకవర్గ టిడిపి మైనార్టీ జనరల్ సెక్రెటరీ షేక్ ఆరిఫ్, మాజీ ఎం పీటీసీ రాజేందర్ రెడ్డి, బీసీ సంఘం నాయకుడు విజయభాస్కర్, పకీ రయ్య, సెల్లు రామచంద్ర, జయ జయ టైలర్ రెడ్డి గురుమూర్తి పృథ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

### ఇంటి స్థలంలో పెన్సింగ్, గేట్లు ధ్వంసం చేసిన ఇద్దరిపై కేసు నమోదు

మదనపల్లెక్రైం, జూలై 1 ప్రభాతవార్త.

మదనపల్లె మండలం కొత్తవారిపల్లి పంచాయతీ భవాని నగర్ లో ఉన్న ఓ ఇంటి స్థలంలో అక్రమంగా చొరబడి, పెన్సింగ్, ఇనుప గేట్లను ధ్వంసం చేసిన ఇద్దరిపై తాలూకా పోలీసులు కేసు నమోదు చేశారు. బాధితుడు సయ్యద్ మహబూబ్ బాషా ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మదనపల్లె మండలం కొత్తపల్లె పంచాయతీ భవానీనగర్ సర్వే నెంబర్ 307లోని ప్లాట్ నెంబర్ 74 (1092 చ. అడుగులు) స్థలాన్ని ఈ ఏడాది ఫిబ్రవరిలో రిజిస్ట్రేషన్ చేయించుకుని, రక్షణగా పెన్సింగ్, గేట్లు ఏర్పాటు చేసుకున్నాని సయ్యద్ మహబూబ్ బాషా తెలిపారు. అయితే, జూన్ 30న మదనపల్లె టౌన్‌కు చెందిన పొంతల చంద్రకళ, ఆమె కుమారుడు రెడ్డి ప్రకాష్ మరికొంత మంది అనుచరులతో కలిసి మా స్థలంలోకి అక్రమంగా ప్రవేశించారన్నారు. అక్కడ ఉన్న పెన్సింగ్, గేట్లను పీకేసి ఆస్తి నష్టం కలిగించారన్నారు. దీంతో తాను తాలూకా పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# డాక్టర్స్‌డే సందర్భంగా కలికిరిలో ఘనంగా హెల్తీ 5కే రన్

కలికిరి, జులై 1, ప్రభాతవార్త:

డాక్టర్స్ డే సందర్భంగా ఇండియన్ మెడకల్ అసోసియేషన్(ఐఎంఏ) పీలేరు మరియు కపిలేశ్వర ఆసుపత్రి, కలికిరి సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం ఉదయం కలికిరి క్రాస్ రోడ్డు నుంచి నిర్వహించిన 5కే రన్ కార్యక్రమం విజయాన్ని సాధించింది. ఈ కార్యక్రమంలో సుమారు 250 మంది వైద్యులు, దంత వైద్యులు, వైద్య విద్యార్థులు, ఆరోగ్య సిబ్బంది, ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రతి 500 మీటర్లకు హైడ్రేషన్ పాయింట్లు ఏర్పాటు చేసి తాగునీరు, గ్లూకాన్‌డీ కలిపిన నీరు అందుబాటులో ఉంచడం జరిగింది. రన్ ముగిసిన అనంతరం కపిలేశ్వర ఆసుపత్రి ప్రాంగణంలో విజేతలకు మెడల్స్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న బ్రిగేడియర్ అనుపం శర్మ (డీఐజీ, సీఏటీ-03, సీఆర్‌పీఎఫ్) మాట్లాడుతూ వైద్యులందరికీ డాక్టర్స్‌డే శుభాకాంక్షలు తెలిపి సమాజ ఆరోగ్య పరిరక్షణలో వైద్యుల సేవలు అమూల్యమైనవని కొనియాడారు. సైనిక్ స్కూలు ఫస్ట్ లేడీ కమలాజిత్ కౌర్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే వైద్యులు కూడా తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. కలికిరి మహిళా డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ గులాబ్ జాన్ మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవరుచుకోవడంలో ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఐఎంఏ పీలేరు అధ్యక్షులు డా.ఆర్.రాజాసాహెబ్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన కపిలేశ్వర ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డా.శివప్రసాద్, సీవీ, సహకరించిన ప్రభుత్వ ఆసుపత్రి కలికిరి వైద్యాధికారి డా.వై.పవన్‌కుమార్, అలాగే కార్యక్రమ విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. జిల్లా ఎన్టీఆర్ వైద్య సేవా కోఆర్డినేటర్




డా.కె.లోకవర్ధన్, పీలేరు ఏరియా ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డా.పి.చంద్రశేఖర్, కపిలేశ్వర ఆసుపత్రి వైద్యులు శివప్రసాద్, డా.ఆర్ఎం.హిమబిందు, ఎస్‌పీఎస్ ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డా.షేక్ మహమ్మద్ వసీం, డా.షేక్ సిమ్రాన్, డా.శివయోగి సోమశేఖర్‌లు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులకు చెందిన వైద్య లు, దంత వైద్యులు, వైద్యసిబ్బంది, వైద్య విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో విద్యార్థికి గాయాలు



మదనపల్లెక్రైం, జూలై 1 ప్రభాతవార్త.

స్కూల్ సమయానికంటే ముందే పాఠశాలకు వచ్చిన ఓ విద్యార్థి, యూనిఫామ్ లేకుంటే ఉపాధ్యాయులు అరుస్తారన్న భయంతోసైకిల్ పై తిరిగి ఇంటికి వెళ్తూ రోడ్డు ప్రమాదానికి గురై కాలి బొటనవేలు కోల్పోయిన విషాద ఘటన మదనపల్లెలో బుధవారం చోటు చేసుకుంది. బాధితుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. నక్కలదిన్నెకు చెందిన శ్రీరాములు, లక్ష్మీదేవి దంపతుల కుమారుడు రెడ్డిహర్ష (15) స్థానిక పప్పిరెడ్డిపల్లి ప్రభుత్వ హైస్కూల్‌లో 10వ తరగతి చదువుతున్నాడు. బుధవారం ఉదయం రెడ్డిహర్ష స్కూల్ సమయం కంటే చాలా ముందే పాఠశాలకు చేరుకున్నాడు. అయితే అప్పటికి ఇంకా ఉపాధ్యాయులు ఎవరూ రాకపోవడంతో, యూనిఫామ్ వేసుకు రావడానికి తిరిగి సైకిల్‌పై ఇంటికి బయలుదేరాడు. ఈ క్రమంలో బెంగళూరు రోడ్డు హైవేలో ఉన్న నక్కలదిన్నె ఆటో స్టాండ్ వద్దకు రాగానే సైకిల్ అదుపుతప్పి కిందపడ్డాడు. ఈ ప్రమాదంలో హర్ష కుడి కాలి బొటన వేలు తీవ్రంగా దెబ్బతింది, కుటుంబ సభ్యులు తీవ్రంగా గాయపడిన విద్యార్థిని వెంటనే మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించగా, కాలి వేలు తీవ్రంగా నలిగిపోయిందని, మెరుగైన అత్యవసర చికిత్స కోసం వెంటనే తిరుపతి రుయా ఆసుపత్రికి తీసుకెళ్లాలని సూచించడంతో కుటుంబ సభ్యులు అక్కడికి తరలించారు.

## 16శాతం హెచ్ఆర్ఏ మంజూరు చేయాలి

### కలెక్టర్‌కు యుటిఎఫ్ విన్నపం

మదనపల్లెక్రైం, జూలై 1 ప్రభాతవార్త.

అన్నమయ్య జిల్లా కేంద్రంగా మదనపల్లిని ప్రకటించిన నేపథ్యంలో, ఇక్కడ పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు 16 శాతం ఇంటి అద్దె భత్యం మంజూరు చేయాలని యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ (యుటిఎఫ్) జిల్లా శాఖ డిమాండ్ చేసింది. ఈ మేరకు బుధవారం అన్నమయ్య జిల్లా కలెక్టర్‌ను యుటిఎఫ్ ప్రతినిధి బృందం కలిసి ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. యుటిఎఫ్ జిల్లా అధ్య క్షులు భోజనపు చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి హేమలత, ఎస్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి మధుసూదన్ ల ఆధ్వర్యంలో నాయకులు కలెక్టర్‌ను కలిసి స్థానిక ఉద్యోగుల సమస్యలను వివరించారు. జిల్లా కేంద్ర స్థాయి హోదాను బట్టి నిబంధనల ప్రకారం 16 శాతం హెచ్ఆర్ఏ వర్తింపజేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని వారు కలెక్టర్‌కు విన్నవించారు. ఉపాధ్యాయుల విన్నపంపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారని, ఈ విషయమై పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు యుటిఎఫ్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా, మండల స్థాయి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

### సహకార వారోత్సవాల్లో భాగంగా మద్దిరేవుల ఉచిత వైద్య శిబిరం



లక్కిరెడ్డిపల్లి, జూలై 01, ప్రభాతవార్త:

సహకార వారోత్సవాల్లో భాగంగా మద్దిరేవుల, సొసైటీ కార్యాలయం నందు లక్కిరెడ్డిపల్లి సింగల్ విండో అధ్యక్షులు దేవేంద్ర రెడ్డి లక్ష్మీ మరాజు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు ఈ కార్యక్రమానికి మండల టిడిపి అధ్యక్షుడు యనమల మదనమోహన్ పాల్గొన్నారు ఈ సందర్భంగా రైతులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా మదన్మోహన్ మాట్లాడుతూ ఈనెల 1వ తేదీ నుంచి ఆరో తేదీ వరకు సహార సహకార సంఘం వారోత్సవాలు జరుగుతాయని ఆయన అన్నారు సొసైటీ ద్వారా సహకార సంఘంలో రైతులు ప్రభుత్వ అందిస్తున్న లోన్లు సబ్సిడీ పనిముట్లను సద్వినం చేసుకోవాలన్నారు సొసైటీలో అప్పులు తీసుకున్న రైతులు సకాలంలో చెల్లించి కొత్త రుణాలు పొందవచ్చు అన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వెంకటరామిరెడ్డి ఆర్ జనార్దన్ రెడ్డి వై పాపయ్య పర్సన్ వి బాబా పకృతి రెడ్డయ్య రామసుబ్బయ్య రాయచోటి సబ్ డివిజన్ సహకార అధికారి ప్రకాష్ సీనియర్ ఇన్స్పెక్టర్ సుబ్బారెడ్డి రామకృష్ణ రైతులు పాల్గొన్నారు.

### శ్రీ వీరభద్ర స్వామి సమేత శ్రీ భద్రకాళి దేవస్థానానికి రూ.1,00,000లు విరాళం



రాయచోటి, జులై 01, ప్రభాతవార్త :

శ్రీ వీరభద్ర స్వామి సమేత శ్రీ భద్రకాళి దేవస్థానం యందు ఈరోజు బెల్గాం చెందిన శ్రీమతి శివలీల, రాచయ్యా. వస్త్రాదు పచ్చపుర, బెల్గాం జిల్లా వారు వారి కుటుంబ సభ్యులు దేవస్థానం యందు జరుగు అన్నదానానికి 1,00,000 రూపాయలు విరాళం ఇచ్చారని ఆలయ చైర్మన్ తిరుమల మనోజ్ కుమార్, ఆలయ కార్యనిర్వాహణాధికారి టివి రమణారెడ్డి తెలియజేశారు. వారికి లక్ష రూపాయల అన్నదాన రిసిప్ట్ అందజేశారు.వారికి వారి కుటుంబ సభ్యులకి స్వామివారి వస్త్రాలతో సన్మానించి ఆశీర్వాదం చేసి వారి కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో ఉండాలని దీవించి స్వామి అమ్మవారు తీర్థ ప్రసాదాలు అందజేసినట్లు వారు తెలిపారు.

## హెడ్‌మాస్టర్‌కు ఐదేళ్ల జైలు శిక్ష

మొదటి పేజీ తరువాయి

సాక్షులను న్యాయస్థానంలో సక్రమంగా హాజరు పరిచారు. ప్రభుత్వ తరపున ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ కొమ్మినేని వేణుగోపాల్ సమర్థవంతమైన వాదనలు వినిపించారు. కోర్టు కానిస్టేబుల్ సి. సుబ్బయ్య సహకరించారు.ఈ సందర్భంగా కేసులో శిక్ష పడేందుకు కృషి చేసిన పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ అభినందించారు.

# ఘోర రోడ్డు ప్రమాదం

మొదటి పేజీ తరువాయి

ఘటనాస్థలికి చేరుకుని మృతదేహాలను స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ప్రమాదానికి గల కారణాలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ఈ ఘటనతో తాళ్లపల్లి ప్రాంతంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## ఫుడ్ అండ్ సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ పదవి

మొదటి పేజీ తరువాయి

పార్టీ కోసం ఆయన అందించిన సేవలను గుర్తించి ఈ అవకాశాన్ని కల్పించినట్లు సమాచారం. జనసేన పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆధ్వర్యంలో ఈ నియామకం జరిగినట్లు పేర్కొంటున్నారు. ఈ సందర్భంగా తుడిమెళ్ల మురళీకృష్ణ మాట్లాడుతూ, తనపై పార్టీ నాయకత్వం ఉంచిన విశ్వాసానికి కృతజ్ఞతలు తెలిపారు. డైరెక్టర్ పదవిని బాధ్యతగా స్వీకరించి, బద్వేల్ నియోజకవర్గ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడంతో పాటు పౌర సరఫరాల శాఖకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ అవకాశం కల్పించిన జనసేన అధ్యక్షుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నాదెండ్ల మనోహర్, ఏపీ అగ్రికల్చరల్ అండ్ హార్టికల్చరల్ కోఆపరేటివ్ చైర్మన్ టి.సి. వరుణ్, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర తదితరులకు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## జాతరలో సరికొత్త అధ్యాయం

### ఏడూరుల్లోనూ కోలాహలంగా గంగజాతర



కాటిపేరి(చౌడేపల్లి), జులై 1 ప్రభాతవార్త

మహిళల దీపారాధన యువతీ యువకుల కేరింతలు చుట్టాల పలకరింపులో పెద్దలు...డప్పుల శబ్దాలు పిల్లనగ్రోవిలతో ఆటపాటలు గెరిగలతో పూనకాలు...వెరసి మండలంలోని కాటిపేరిలో గంగజాతర కోలాహలంగా జరిగింది. కాటిపేరి పంచాయతీలో 7గ్రామాలున్నాయి. అన్ని గ్రామాల్లోనూ ఏక కాలంలో గంగజాతర నిర్వహించడంతో ప్రత్యేకత నెలకొనింది. కాటిపేరి, అగస్తిగానిపల్లి, చిన్నగొర్నికుంట, పెద్దగొర్నికుంట, కావలేపల్లి, వడ్డివారిపల్లి, గురుముర్ధనపల్లి గ్రామాల్లోని గ్రామదేవతలకు విశేష పూజలను నిర్వ హించారు. రెండు రోజులపాటు జరిగిన జాతరలో మహిళల దీపారాధన, గరిగె మోయడం వంటివి హైలె ట్‌గా నిలచాయి. పొట్ట చేతపట్టుకొని ఆయా గ్రామాల నుంచి వెళ్ళి వచ్చిన వారితో పల్లెసీమలు నిండుగా కనిపించాయి. ఇతర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో ప్రజలు తరలివచ్చి కుల, మతాలకతీతంగా సహపంక్తి భోజనాలు చేసారు. పలువురు రాజకీయ ప్రముఖులు, పారిశ్రామిక వేత్తలు ఆయా గ్రామాల దేవతల పూజాది కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

CHANGE OF SURNAMES
I Padakandla Hussain Basha, S/o Padakandla Mahaboob Hussain, D.No.5-41, Veluvali (V), Rajupalem (M), Kadapa (Dt), A.P. 516359. My Family Members Surname Change For Passport No.R2374017, ARN No 26-1069867280. From 1. Shaik Hussain Basha To Padakandla Hussain Basha, 2. Shaik Mahaboob Hussain To Padakandla Mahaboob Hussain, 3. Shaik Hussaina To Padakandla Hussain Bee, 4. Gunaj Begum To Padakandla Gunaj Begum. VIDE AFFIDAVIT DATED 30-06-2026 BEFORE.

# పుస్తకాల బదులు పారలు



## ముద్దనూరు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులతో మట్టి పనులు

**ముద్దనూరు, జూలై 01 ప్రభాతవార్త:**
విద్యార్థులు చదువుతో భవిష్యత్తును నిర్మించుకోవాల్సిన వయస్సులో, చేతిలో పుస్తకాల బదులు పారలు, గునపాలు పట్టించి మట్టి పనులు చేయించడం ముద్దనూరు ప్రభుత్వ బాలుర ఉన్నత బుధవారం పాఠశాలలో మరోసారి వెలుగులోకి వచ్చింది. ఇదే తరహా ఘటన గతంలో కూడా చోటుచేసుకున్నప్పటికీ, సంబంధిత అధికారుల నిర్లక్ష్యంతో మళ్లీ పునరావృతమైందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల ఆవరణలో ఆటస్థలం అభివృద్ధి పేరుతో విద్యార్థులను ఎండలో మట్టి తవ్వించడం, మోపించడం, సమం చేయించడం వంటి పనుల్లో నిమగ్నం చేసిన దృశ్యాలు తీవ్ర విమర్శలకు దారితీశాయి. విద్యార్థులు యూనిఫారంలోనే శారీరక శ్రమ చేయడం పలు ప్రశ్నలకు తావిస్తోంది. తమ పిల్లలను విద్యాభ్యాసం కోసం పాఠశాలకు పంపితే, కూలీ పనులు చేయించడం ఎంతవరకు సమంజసమని తల్లిదండ్రులు మండిపడుతున్నారు. పాఠశాల అభివృద్ధి పనులకు ప్రభుత్వ నిధులు ఉన్నప్పటికీ, విద్యార్థులతోనే పనులు చేయించడం విద్యా శాఖ నిబంధనలకు విరుద్ధమని విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. గతంలో ఇదే అంశంపై విమర్శలు వచ్చినా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోకపోవడం వల్లే మరోసారి ఇలాంటి ఘటన జరిగిందని స్థానికులు పేర్కొంటున్నారు. వెంటనే పూర్తి స్థాయి విచారణ చేపట్టి, విద్యార్థులతో పనులు చేయించిన ఉపాధ్యాయులు, బాధ్యులపై శాఖాపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటనపై మండల విద్యా శాఖ అధికారి (ఎంఈఓ) నాగేశ్వర నాయక్‌ను వివరణ కోరగా, "విద్యార్థులతో పనులు చేయించడం తీవ్రంగా పరిగణిస్తున్నాం. విచారణ జరిపి బాధ్యులపై కఠిన శాఖాపరమైన చర్యలు తీసుకుంటాం" అని తెలిపారు. అయితే గతంలో కూడా ఇలాంటి హామీలే ఇచ్చారని, ఈసారి మాత్రం చర్యలు మాటల్లో కాకుండా ఆచరణలో కనిపించాలని తల్లిదండ్రులు, ప్రజలు కోరుతున్నారు.

## ఈఏపీసెట్‌లో విద్యార్థుల ప్రతిభ




**బద్వేలు అర్బన్ ,జూలై 1, ప్రభాత వార్త,**
రాష్ట్రవ్యాప్తంగా విడుదలైన ఎపి సెట్2026 (ఎంసెట్) ఫలితాల్లో పట్టణంలోని డా. బి.జె.యస్.ఆర్. మరియు సుభాష్ గాయత్రీ జూనియర్ కళాశాలల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. ఇంజినీరింగ్ విభాగంలో సుదీక్షిత్ నలిదేశి రాష్ట్ర స్థాయిలో 2604వ ర్యాంకు సాధించి బద్వేల్ నియోజకవర్గానికి అరుదైన గుర్తింపును తీసుకొచ్చాడు. నియోజకవర్గ స్థాయిలోనే అత్యుత్తమ ర్యాంకు సాధించి కళాశాల ప్రతిష్ఠను మరింత పెంచాడు. అలాగే పి. ధన్వి రాష్ట్ర స్థాయిలో 12275వ ర్యాంకు, బి. గుణవర్షిణి 13488వ ర్యాంకు సాధించి కళాశాలల విజయ పరంపరను కొనసాగించారు. ఈ సందర్భంగా విజయం సాధించిన విద్యార్థులను అభినందించిన డా. బి.జె.యస్.ఆర్. జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బి. వీరశేఖర్ రెడ్డి మరియు సుభాష్ గాయత్రీ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బి. శివశంకర్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల కృషి, తల్లిదండ్రుల సహకారం, అధ్యాపకుల అంకితభావమే ఈ విజయాలకు కారణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## ప్రజా సంక్షేపమే ప్రభుత్వ ధ్యేయం



**బద్వేలు అర్బన్, జూలై 1, ప్రభాతవార్త**
మున్సిపాలిటీ పరిధిలో తొట్టిగారిపల్లి చెన్నంపల్లి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు జీవి సుబ్బారెడ్డి పాల్గొని పింఛన్ల పంపిణీ చేయడం జరిగింది. పంపిణీ కార్యక్రమంలో లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పింఛన్లు అందించి ప్రజల సమస్యలు తెలుసుకుని వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకునే విధంగా 'పేదల సేవలో' కార్యక్రమంలో భాగంగా సచివాలయ సిబ్బందితో కలిసి ఎన్టీఆర్ భరోసా పింఛన్లను అందజేశారు. ఈ సందర్భంగా అవ్వాతాతలు, దివ్యాంగులు మరియు ఇతర లబ్ధిదారులతో మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానిక మహిళలు వార్డులో నెలకొన్న రోడ్ల దుస్థితి, డ్రైనేజీ సమస్యలు మరియు మంచినీటి సరఫరా ఇబ్బందులను దృష్టికి తీసుకువచ్చార సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్ర తినిధులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## ఖాజీపేటలో భూవివాదం

### నిజమైన యజమాని గుర్తించాలని విజ్ఞప్తి



**ఖాజీపేట జూలై1, ప్రభాతవార్త**
మండలం సుంకేసుల గ్రామం సర్వే నంబర్ 678/B లోని 0.15 సెంట్ల భూవివాదం తీవ్ర చర్చనీయాంశమైంది. ఈ భూమి తాను సుమారు మూడు సంవత్సరాల క్రితం మాలే సరస్వతి, మాలే కళ్యాణి వద్ద నుంచి కొనుగోలు చేసినట్లు గంగవరం సూర్య సుమన్ రెడ్డి తెలిపారు.ప్రక్కనున్న సర్వే నంబర్ 621/1లోని భూమి 1963 రికార్డుల ప్రకారం గ్రామకంటం కావడంతో అప్పట్లో రిజిస్ట్రేషన్ జరగలేదని, ఆ పరిస్థితిని ఉపయోగించుకుని తమ భూమి హద్దుల్లో తప్పుగా నమోదు చేయించుకున్నారని ఆయన ఆరోపించారు. తరువాత కాలంలో హద్దులు మార్చి తమ భూమిని కూడా ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు.సంబంధిత వ్యవహారంలో ఫోర్జరీ సంతకాలతో పోలీస్, రెవిన్యూ, రిజిస్ట్రేషన్ శాఖలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని బాధితుడు ఆరోపించారు. డీఎస్పీ విచారణకు పిలిచినా ప్రత్యర్థులు హాజరుకావడం లేదని ఆయన తెలిపారు.తమ వద్ద అన్ని ధ్రువపత్రాలు ఉన్నాయని, అధికారుల సమక్షంలో సమగ్ర విచారణ జరిపి నిజమైన యజమానులను గుర్తించాలని బాధితుడు కోరారు.

# బిఎల్ఓలతో కలిసి ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పూర్తి చేయాలి

**వేంపల్లె జులై 01 ప్రభాతవార్త**
ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా విశ్రాంత తహసీల్దార్ శ్రీనివాసులు పలు దిశా నిర్దేశాలు సూచించారు. బుధవారం స్థానిక వైఎస్ఆర్సిపి కార్యాలయంలో బూత్ కమిటీ సభ్యులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. బిఎల్ఓ లతో కలిసి ఆయా వార్డుల్లో ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పూర్తి చేసేందుకు బూత్ కమిటీ సభ్యులు కృషి చేయాలని, ఎన్యుమరేషన్ పత్రాలు పూర్తి వివరాలతో నమోదు చేసి..మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే అర్హత కలిగిన ఉన్న ఓటర్ల పేర్లు చేజారకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఓటు హక్కును పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని సూచించారు. ఎస్ఐఆర్ పక్రియ పూర్తి అయ్యే వరకు బూత్ కమిటీ సభ్యులు ఓటర్లకు అందుబాటులో ఉండాలని సూచనలు చేశారు. అలాగే మ్యాపింగ్ ప్రక్రియపై బిఎల్ఓ లకు బూత్ కమిటీ సభ్యులు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి సభ్యుడు మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి, వైసిపి కన్వీనర్ చంద్రఓబుల్ రెడ్డి,మాజీ షాదీఖానా చైర్మన్ శక్షా వల్లీ,ఉపాధ్యక్షులు మునీర్, రవిశంకర్ గౌడ్, ఎంపీటీసీ లు రాజకుమార్, హబీబుల్లాహ, రహమతుల్లా ఖాన్,మాజీ కోఆపరేషన్ సభ్యులు మటన్ బాబా, రామచంద్ర రెడ్డి, దస్తగిరి, నాయకులు బూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## రావులపల్లెలో గ్రామసభ

**ఖాజీపేట,జూలై 1(ప్రభాతవార్త**
పంచాయతీ సచివాలయంలో స్పెషలాఫీసర్ ఎంఈఓ ఆదేశాల మేరకు బుధవారం పంచాయతీ ఇంచార్జ్ సెక్రెటరీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ దుగ్గిరెడ్డి లక్ష్మిరెడ్డి పాల్గొన్నారు పంచాయతీలో సం బంధించిన వంటి సమస్యలపై పరిశీలించి ఏవైనా స్పష్టమైనటి గ్రామసభలో తెలియజేయడం జరిగింది.

## నూతన ఆలయం పై కలశ, సుదర్శన చక్ర ప్రతిష్ట

**రాజుపాలెం, జులై 1, ప్రభాతవార్త.**



మండల పరిధిలోని వెల్లాల పుణ్యక్షేత్రంలో గల శ్రీ సంజీవ రాయ స్వామి మహా కుంభాభిషేకం కార్యక్రమంలో భాగంగా మూడవరోజు శ్రీ సంజీవరాయ స్వామి నూతన ఆలయం పై బుధవారం కలశ ప్రతిష్ట, సుదర్శన చక్ర ప్రతిష్ట, మూలవిరాట్ కు 108 కలశములతో పూజా సుగంధ ద్రవ్యములతో నిండిన పవిత్ర జలాభిషేకము వంటి కార్యక్రమములు దేవాదాయ శాఖ కమిటీ చైర్మన్ జి లక్ష్మినారాయణరెడ్డి ఆధ్వర్యంలో వేద పండితులు శాస్త్రోక్తంగా వైభవపేతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వాహక అధికారి కె.వి రమణ,మాజీ జెడ్పీటిసి సభ్యుల తోట మహేశ్వర్ రెడ్డి, టిడిపి నాయకులు సుబ్బిరెడ్డి, కమిటీ సభ్యులు నరసింహారెడ్డి, బూతురు వెంకట్రాంరెడ్డి, ఆదినారాయణ రెడ్డి, రామ్మోహన్ వీణా మాధవాచార్యులు పండితుల బృందం పాల్గొన్నారు. పొద్దుటూరు ఇస్కాన్ మందిర నిర్వాహకులు శ్రీమాన్ మధురైస్ ప్రభు వారిచే ప్రవచనాలు భక్తులకు బోధించారు. శ్రీ హనుమంతుని సేవా తత్వము అతనికున్న గొప్ప బలము నకు ఏనాడు ఉప్పొంగిపోలేదని శ్రీరామచంద్రుని సేవలోనే ఉన్నారని తెలిపారు. ప్రతి మనిషి శ్రీ ఆంజనేయ స్వామిని ఆదర్శంగా తీసుకొని సమాజసేవలో ధర్మాన్ని కాపాడాలని ఆయన తెలిపారు.



## సాకేత్‌కు ఏపీఈఏపీసెట్లో 6 వ ర్యాంకు

**సిద్ధవటం జూలై 1 ప్రభాతవార్త**



సిద్ధవటం మండలం వంతాటిపల్లి గ్రామానికి చెందిన ముక్కర సాకేత్ తన అద్భుతమైన ప్రతిభ, కఠోర శ్రమ, పట్టుదలతో ఏపీ ఈ ఏపీ సెట్లో 6వ ర్యాంక్ సాధించినందుకు చాలా సంతోషంగా ఉంది. అంతేకాకుండా ఇటీవల విడుదలైన జేఈఈ అడ్వాన్స్డ్ నందు 28వ ర్యాంకు సాధించి ప్రతిష్టాత్మకమైన ఐఐటీ బాంబేలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ సి ఎస్ సి సీటు సాధించడం మా కుటుంబానికి ఎంతో గర్వకారణంగా నిలిచారు. ఈ విజయం అందించిన ఉపాధ్యాయులు, ప్రోత్సహించిన తల్లిదండ్రులు, శ్రేయోభిలాషులకు మా హృదయపూర్వక కృతజ్ఞతలు. భవిష్యత్తులో సాంకేతిక రంగంలో మరిన్ని విజయాలు సాధించి దేశానికి సేవ చేస్తానని తెలిపారు.

## 20 రోజులుగా వెలగని వీధి దీపాలు..

**ముద్దనూరు: జూలై 01 (ప్రభాతవార్త)**
పట్టణంలోని కొత్తకోట్టాల వీధిలో గత 20 రోజులుగా వీధి విద్యుత్ దీపాలు వెలగకపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయమై పలుమార్లు పంచాయతీ సిబ్బందికి ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని వీధి ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వీధి దీపాలు వెలగకపోవడంతో రాత్రి వేళల్లో చీకటి అలుముకుని, రహదారిపై విషపురుగులు సంచరిస్తుండటంతో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. చిన్నారులు, మహిళలు, వృద్ధులు రాత్రి సమయంలో బయటకు రావాలంటే ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందని వాపోయారు.ఇప్పటికైనా సంబంధిత పంచాయతీ అధికారులు స్పందించి వీధి విద్యుత్ దీపాలను వెంటనే మరమ్మతు చేసి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

## ఉక్కు పరిశ్రమకు ఇంకెన్నిసార్లు శంకుస్థాపనలు

### సెయిల్ ఆధ్వర్యంలోనే కడప ఉక్కు ఏర్పాటు చేయాలి

**బద్వేలు అర్బన్, జూలై 1 , ప్రభాతవార్త**



కడప ఉక్కు పరిశ్రమకు ఇంకెన్నిసార్లు శంకుస్థాపనలు చేస్తారని, శంకుస్థాపన రాళ్లు రాయలసీమ నిరుద్యోగులకు సమాధి రాళ్లుగా మారాయని డీవైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షుడు ముడియం చిన్ని మండిపడ్డారు. బుధవారం ఆయన మాట్లాడుతూ, విభజన చట్టంలో హామీ ఇచ్చినట్లు సెయిల్ ఆధ్వర్యంలోనే కడపలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. నలుగురు ముఖ్యమంత్రులు మారినా కడప ఉక్కు పరిశ్రమ శంకుస్థాపన పనులకే పరిమితమైందని విమర్శించారు. ఎన్నికలప్పుడు అధికారంలోకి వస్తే ఉక్కు పరిశ్రమ నిర్మిస్తామని చెప్పి, తర్వాత శంకుస్థాపనలకే పరిమితమవుతున్నారని విమర్శించారు. వెంటనే కేంద్రంపై ఒత్తిడి తెచ్చి సెయిల్ ఆధ్వర్యంలో ఉక్కు పరిశ్రమ పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో 'కడప ఉక్కు ఆంధ్రుల హక్కు' పేరుతో రాష్ట్రవ్యాప్తంగా పోరాటాలు చేపడతామని హెచ్చరించారు.

## ఉక్కు పరిశ్రమ పనులు ప్రారంభించాలి

**బద్వేల్, జూలై 1, ప్రభాతవార్త**



కడప ఉక్కు పరిశ్రమను కేవలం శంకుస్థాపనలకే పరిమితం చేయకుండా నిధులు కేటాయించి నిర్మాణ పనులు ప్రారంభించాలని సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ జిల్లా స్టాండింగ్ కమిటీ సభ్యుడు ఎస్ చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని భగత్‌సింగ్ నగర్‌లో పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత 19 సంవత్సరాలుగా కడప ఉక్కు పరిశ్రమ పేరుతో ప్రజలకు హామీలు మాత్రమే ఇస్తున్నారని విమర్శించారు. 2007, 2018, 2019, 2023 సంవత్సరాల్లో నలుగురు ముఖ్యమంత్రులు శంకుస్థాపనలు చేసినప్పటికీ ఇప్పటికీ పరిశ్రమ నిర్మాణంలో గణనీయమైన పురోగతి లేదన్నారు. గత ఏడాది కడపలో జరిగిన మహానాడులో, అలాగే యువగళం పాదయాత్ర సందర్భంగా వారం రోజుల్లో ఉక్కు పరిశ్రమ పనులు ప్రారంభిస్తామని ఇచ్చిన హామీని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యుడు కె. జకరయ్య, నియోజకవర్గ కమిటీ సభ్యులు రామరాజు, కె. బాబు, చంద్రపాల్ తదితరులు పాల్గొన్నారు.

## మంచూరు సూర్యనారాయణ రెడ్డి జన్మదిన వేడుకలు

**బద్వేల్ అర్బన్ : జులై 01 : ప్రభాతవార్త :**
డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం నియోజకవర్గ స్థాయిలోని పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు, రైతులు అభిమానులు ఉదయం నుంచే ఆయనను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. భారీ పూలమాలలు, బొకేలతో సూర్యనారాయణ రెడ్డిని ఘనంగా సత్కరించి, కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఉదయం స్థానిక శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో సూర్యనారాయణ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు ఆయనకు ప్రత్యేక ఆశీర్వచనాలు అందించి తీర్థప్రసాదాలు అందజేశారు. స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలోని రోగులకు సీమంక్ హాస్పిటల్ డైరెక్టర్ జహంగీర్ భాష ఆధ్వర్యంలో పలువురికి భోజనాలు పండ్లను పంపిణీ చేశారు. సూర్యనారాయణ రెడ్డి డీసీసీ బ్యాంక్ చైర్మన్‌గానే కాకుండా, భవిష్యత్తులో మరిన్ని ఉన్నతమైన రాజకీయ పదవులు చేపట్టి, ప్రజాసేవలో ముందుండాలని పలువురు ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో ఆరవ శ్రీనివాసులు రెడ్డి, పల్లె రమేష్ రెడ్డి, జి.వి. సుబ్బారెడ్డి, కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం రూరల్ అధ్యక్షులు వల్లంకొండు వెంకటరమణ సెక్రెటరీ సివి నాగేశ్వరరావు అధ్యక్షులు పి.వి.ఎన్. ప్రసాద్, కె.వి. సుబ్బారావు, డాక్టర్ కొంకుల రాంబాబు, రామకృష్ణ, తులసి, వెంకట శివనారాయణ, సుధాకర్, వడ్లపూడి నాగభూషణం, కొత్తపు మునిరెడ్డి, లకిడి విజయభాస్కర్, మాచపల్లి కృష్ణారెడ్డి, ప్రభుత్వ హాస్పిటల్ డైరెక్టర్ జహంగీర్ బాషా, పరిటాల వెంకటసుబ్బయ్య,ఎస్.ఎం. బాషా, సిమెంట్ షరీఫ్, ఉత్పత్తి గంగాదర్ రెడ్డి, అన్నా క్యాంటీన్ చైర్మన్ నాగిరెడ్డి శివమ్మ, రాధా కృష్ణారెడ్డి హుస్సేన్, గుర్రంపాటి కృష్ణారెడ్డి, వెంకటసుబ్బయ్య, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొని చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.



## రాష్ట్ర మహా ఆర్యవైశ్య సభ

## లీగల్ సెల్ కమిటీ చైర్మన్‌గా సివి సురేష్

**ప్రొద్దుటూరు జూలై 1 ప్రభాతవార్త**



ప్రొద్దుటూరుకు చెందిన ప్రముఖ న్యాయవాది మాజీ ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యవైశ్య సభ కమిటీ సభ్యులు సి.వి సురేష్ రాష్ట్ర ఆర్యవైశ్య సభ లీగల్ సెల్ చైర్మన్ గా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా సివి సురేష్ మాట్లాడుతూ రాష్ట్ర మహా ఆర్యవైశ్య సభ తన మీద పెట్టిన ఈ బాధ్యతను తన వంతు కర్తవ్యంగా నిర్వహిస్తానని ఆయన తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్యవైశ్యుల సంక్షేమానికి సమస్యల పరిష్కారానికి తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని ఆయన తెలిపారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర ఆర్యవైశ మహా సభ అధ్యకులు ఇల్లూరు లక్ష్మయ్య, మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ కు ధన్యవాదాలు తెలిపారు, ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్యవైశ్య సభ్యులు ప్ర ముఖులు సివి సురేష్ ను అభినందించారు.

## తాగునీటి సమస్య పరిష్కారానికి కొత్త బోరు ఏర్పాటు

**వేంపల్లె జులై 01 ప్రభాతవార్త**
మండలంలోని నేలవరం తాండా ప్రాంతంలో తీవ్ర తాగునీటి సమస్య పరిష్కారానికి కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి కృషి చేశారని జడ్పీటిసి సభ్యుడు మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి వెల్లడించారు. బుధవారం ఎంపి నిధుల కింద రూ.4 లక్షలు, మండల గ్రాంట్ కింద రూ.4 లక్షలు నిధులు మంజూరు చేసి, కొత్త తాగునీటి బోరును ఏర్పాటు చేశారు. వివరాల్లోకి నేలవరం తాండా ప్రాంతంలో తీవ్ర తాగునీటి ఎద్దడి తలెత్తిందని, దీంతో గ్రామ ప్రజలు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆ గ్రామ ప్రజలు స్థానిక జడ్పీటిసి మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆ విషయాన్ని కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఎంపీ తక్షణమే స్పందించి పరిష్కారానికి కృషి చేశారు. ఆ గ్రామ ప్రజలు ఎంపి వైఎస్ అవినాష్ రెడ్డి, జడ్పీటీసీ రవికుమార్ రెడ్డి, ఎంపిటిసి రుద్ర శివశంకర్ రెడ్డి లను ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తమ సమస్య పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపిన జడ్పీటిసి మాచిరెడ్డి రవికుమార్ రెడ్డిని ఎన్నటికీ మరువలేమని కొనియాడారు.

## మావిగన్ పార్టీ సముద్రంలో కలవడం ఖాయం

**ఒంటిమిట్ట జూలై 01 ప్రభాతవార్త**
మావిగన్ పార్టీ కచ్చితంగా సముద్రంలో కలవడం ఖాయమని బుధవారం పత్రికా సమావేశంలో రాష్ట్ర మాజీ కల్లు గీత డైరెక్టర్ కొమర. వెంకట నరసయ్య అన్నాడు. ఈ సందర్భంగా ఆయన సమావేశంలో మాట్లాడుతూ మావిగన్ పార్టీ విధానం అంటూ వైసిపి అధ్యక్షుడు వైయస్. జగన్మోహన్ రెడ్డి బుధవారం చేసిన ప్రకటనతో తమ పార్టీ కచ్చితంగా బంగాళాఖాతంలో కలవడం ఖాయమన్నారు. 2029 వ సంవత్సరంలో నిర్వహించే ఎన్నికల్లో వైసీపీ తన మేనిఫెస్టోలో మచిలీపట్నం, గుంటూరు, విజయవాడ మూడు రాజధానులు కూడిన మావిగన్ పార్టీ విధానమని ప్రజల్లోకి వెళ్లడం ఆ విధానాన్ని కోరుకునేవాళ్లు తమ పార్టీకి ఓట్లు వేస్తారని అమరావతి రాజధానిని కోరుకునేవాళ్లు టిడిపికి ఓట్లు వేస్తారని అంటూ ప్రజల్లోకి వెళ్ళడం హాస్యాస్పదంగా ఉందని ఆయన అనుభవ రాహిత్యానికి పరాకాష్ట అని విమర్శించాడు. రాష్ట్ర అభివృద్ధి చెందుతూ ఉంటే సంతోషంగా ఉండాల్సింది పోయి సమస్యలు లేవనెత్తడంపై రాష్ట్ర ప్రజలు ఒప్పుకోరని విమర్శించడం మానుకోవాలని ఈ సందర్భంగా పత్రిక సమావేశంలో ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సీనియర్ టిడిపి నాయకులు సుబ్రహ్మణ్యం, ఈశ్వరయ్య పాల్గొన్నారు.

## సంక్షేమ ఫలాలు అందరికీ అందించడమే లక్ష్యం

### టిడిపి అసెంబ్లీ ఇన్చార్జ్ జగన్మోహన్ రాజు

**రాజంపేట, జూలై 1 ప్రభాతవార్త**



కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికి సక్రమంగా అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని టిడిపి రాజంపేట అసెంబ్లీ ఇంచార్జ్ జగన్మోహన్ రాజు అన్నారు. బుధవారం కూచువారిపల్లి గ్రామపంచాయతీలో ఎన్టీఆర్ సామాజిక భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమానికి హాజరై పలువురికి పింఛన్లు అందజేశారు. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొని వీధులను శుభ్రం చేసే కార్యక్రమంలో పాల్గొన్నారు. లబ్ధిదారులకు స్వయంగా పెన్షన్ అందజేసి వారి యోగక్షేమాలను చమర్తి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రవికుమార్ నాయుడు, సొసైటీ చైర్మన్ ముల్లగూరి సుబ్రహ్మణ్యం నాయుడు,పోలి నీటి సంఘం చైర్మన్ నాగినేని నాగేశ్వర్ నాయుడు,మండల ప్రధాన కార్యదర్శి జీవీ సుబ్బరాజు, గ్రామ సీనియర్ నాయకులు అమ్మినేని వెంకటయ్య నాయుడు,మాజీ వైస్ ఎంపీపీ రామ నర్సింహులు నాయుడు ,మండల క్లస్టర్ ఇంచార్జ్ దగ్గుబాటి వెంకటేశ్వర్లు నాయుడు,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ టెక్కోమ్ మల్లికార్జున్ నాయుడు, యూనిట్ ఇంచార్జ్ బాసినేని బాలాజీ ,మాజీ పార్లమెంట్ అధికార ప్రతినిధి అమ్మినేని అజయ్ కుమార్,గ్రామ అధ్యక్షులు నాగినేని దివాకర్ నాయుడు, మాజీ మండల అధ్యక్షులు కోవూరు సుబ్రహ్మణ్యం నాయుడు, దాసరి కళాధర్, మాజీ తెలుగు యువత నాయకులు దగ్గుబాటి రవి,అమ్మినేని సాయి,తలపనేని శ్రీనివాసులు నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## దేవస్థాన నూతన మేనేజర్‌గా ప్రసాద్..

**బ్రహ్మం గారిమఠం జూలై 01 ప్రభాతవార్త**



ప్రముఖ పుణ్యక్షేత్రమైన జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మఠం దేవస్థాన నూతన మేనేజర్‌గా పిపిఎన్ ప్రసాద్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవాదాయ ధర్మాదాయ శాఖ చట్టం లోబడి నూతన మేనేజర్ గా బాధ్యతలు స్వీకరిస్తున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం పాత్రికేయులతో మాట్లాడుతూ మఠం అభివృద్ధే ధ్యేయంగా మఠాధిపతి శ్రేయస్సు లక్ష్యంగా మఠం స్వయం ప్రతిపత్తి కాపాడుతూ భక్తులకు సౌకర్యాలు మెరుగు పరచడానికి శాయశక్తులా కృషి చేస్తాను అని నూతన మేనేజర్ ప్రసాద్ తెలిపారు.

## డెంగ్యూ వ్యతిరేక దినోత్సవం పై ర్యాలీ




**పెద్దమండెం జూలై 1 ప్రభాతవార్త**
మే నెలలో డింగ్ వ్యతిరే క దినోత్సవాలపై వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు వాతావరణ ప్రభావాలు వల్ల మే నెలలో డెంగ్యూ వ్యాధులు ప్రబలుతాయని ప్రతి సంవత్సరం నివారణ వాస్తవాలను నిర్వహించడం జరుగుతుందన్నారు ఈ సందర్భంగా డెంగ్యూ వస్తే అధిక జ్వరం నీరసం తలనొప్పి కండరాల నొప్పులు లక్షణాలు ఉంటాయన్నారు ఉంటే వెంటనే స్థానిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి చూపించుకో వాళ్లని డాక్టర్ హరి వర్మ అన్నారు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకొని నీటి నిల్వలు లేకుండా చూడాలన్నారు నీతి గుంటల్లో ఫ్లోరిన్ చల్లి దోమలు ప్రబలకుండా చూసుకోవాలన్నారు నిదురించే సమయంలో దోమతెరలు వాడాలన్నారు ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలంటే పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటే సరిపోతుందన్నారు వర్షాకాలం కారణంగా నీటి గుంటలులో నీరు నిలవకుండా చూసుకోవాలి అన్నారు ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ మురళీధర్ రాయచోటి మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాస్ నాయక్ ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## సహకార వారోత్సవాలు భాగంగా ఉచిత వైద్య శిబిరం

**సిద్ధవటం, జూలై 1 ప్రభాతవార్త**



సహకార వారోత్సవాలు సందర్భంగా మండల కేంద్రమైన సిద్ధవటం కోఆపరేటివ్ బ్యాంక్ ఆవరణంలో బుధవారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి పేషెంట్లకు వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర దూదేకుల కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ వీరభద్రుడు మాట్లాడుతూ సహకారం వారోత్సవాల సందర్భంగా సింగిల్ విండో అధ్యక్షులు దారపునేని దశరథ నాయుడు పిలుపు మేరకు వైద్య శిబిరంలో పాల్గొని పేషెంట్లకు బిపి, షుగర్, దీర్ఘకాలిక వ్యాధులు పరీక్షించి తగు సలహాలు సూచనలు అందించామన్నారు టిడిపి రాష్ట్ర కార్యదర్శి మోహన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక కోఆపరేటివ్ బ్యాంకులలో ఇలాంటి సేవలు అందించడం సంతోషమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి మోహన్ రెడ్డి, రాష్ట్ర నూర్ భాషా దూదేకుల కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ నాగూరు వీరభద్రుడు, సింగిల్ విండో అధ్యక్షులు దశరథ నాయుడు, సి ఓ సుకుర్ భాష, ఐ టీడీపీ మండల అధ్యక్షులు హరి ప్రసాద్, మాధవరం గ్రామ ప్రధాన కార్యదర్శి మురళి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకోండి

**ప్రొద్దుటూరు, జులై 1, ప్రభాతవార్త**
పట్టణ ప్రజల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు వంకదార నరేంద్రరావు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా బుధవారం ప్రొద్దుటూరు కు విచ్చేసిన రాష్ట్ర ఆరోగ్య, వైద్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి వై. సత్యకుమార్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన నాలుగు ప్రధాన అంశాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రొద్దుటూరులోని శివాలయానికి సంబంధించిన అవినీతి ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకుని ఆలయ ఆస్తులను, భక్తుల విశ్వాసాన్ని కాపాడాలని కోరారు. అలాగే పట్టణంలో వీధుల్లో సంచరిస్తున్న గోవుల సమస్యపై శాశ్వత పరిష్కారంగా ప్రభుత్వ ఆధ్వర్యంలో గోశాల ఏర్పాటు చేసి తగిన స్థలం కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. తెలుగు భక్తి సాహిత్యానికి విశేష సేవలందించిన శ్రీ తాళ్లపాక అన్నమాచార్యుల వారి విగ్రహాన్ని ప్రొద్దుటూరులో ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సహకరించాలని కోరారు. అదే విధంగా వైఎంఆర్ కాలనీలోని అర్బన్ హెల్త్ సెంటర్‌కు అవసరమైన మౌలిక సదుపాయాలు, వైద్య పరికరాలు, సిబ్బంది మరియు అభివృద్ధి నిధులు తక్షణమే మంజూరు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ అంశాలపై మంత్రి వై. సత్యకుమార్ సానుకూలంగా స్పందించి సంబంధిత శాఖల అధికారులతో చర్చించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు వంకదార నరేంద్రరావు తెలిపారు.

## వెల్లాల పుణ్యక్షేత్రమునకు దేవాదాయ శాఖ మంత్రి రాక

**రాజుపాలెం, జులై 1, ప్రభాతవార్త.**
మండల పరిధిలోని వెల్లాల పుణ్యక్షేత్రంలో నూతనంగా నిర్మించిన శ్రీ సంజీవరాయ స్వామి ఆలయ ప్రారంభము, స్వామివారి మహా కుంభాభిషేకమునకు నేడు రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి హాజరవుతున్నారు. దీంతోపాటు పుణ్యక్షేత్రంలో గల శ్రీ చెన్నకేశవ స్వామి నూతన ఆలయ నిర్మాణమునకు భూమి పూజ కార్యక్రమం కూడా ఆయన చేయనున్నారు. అనంతరం మండల పరిధిలోని కూలూరు గ్రామంలో పురాతన శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ పునర్నిర్మాణ భూమి పూజ కార్యక్రమం కూడా పాల్గొంటారు. ఈయనతోపాటు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజు రెడ్డి, కొండారెడ్డి,మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ రైతులకు ఉచిత వైద్య శిబిరం

**సుండుపల్లె, జులై 01,ప్రభాతవార్త :**



ప్రాథమిక సహకార సంఘ వారోత్సవాల భాగంగా జూన్ 29 వ తేది నుండి జులై 6 వ తేదీ వరకు వ్యవసాయ రైతులకు ఉచిత వైద్య శిబిరం జులై 1 న ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్ పిఏసిఎస్ కార్యాలయంలో బుధవారం వైద్య శిబిరాన్ని డాక్టర్ దిలీప్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని సంఘ చైర్ పర్సన్ బెల్లాల రమణయ్య తెలియజేసాడు. ఈసందర్భంగా డాక్టర్ దిలీప్ గుప్త మాట్లాడుతు స్థానిక రైతులు సంఘ సభ్యులు మరియు గ్రామ స్తులు దాదాపు 40 మందికి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య సలహాలు మరియు మందులు ఇవ్వడం జరిగిందని తెలియజేసాడు.ఈ కార్యక్రమంలో పర్సన్ ఎం సురేష్ నాయుడు, ముఖ్య కార్యనిర్వాహకారి బి ల క్ష్మీనారాయణ, జి లక్ష్మయ్య ,ఎన్ శివప్రసాద్ ,ఎన్ శివరాం మరియు సి హె చ్ ఓ, రామకృష్ణ యాదవ్, సూపర్ వైజర్ సదాశివారెడ్డి, ఆరోగ్య కార్యకర్తలు, రామయ్య, నీలిమ, వెంకటలక్ష్మి, ఫిర్దోస్, ఆషా కార్యకర్తలు సభ్యులు రైతులు పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరులో మహాకుంభాభిషేకం

**ప్రొద్దుటూరు అర్బన్, జులై 1, ప్రభాతవార్త :**
స్థానిక పప్పుల బజార్ వీధిలో గల శ్రీశ్రీశ్రీ గంగమ్మ దేవాలయ పునఃప్రారంభ కార్యక్రమంలో భాగంగా మహాకుంభాభిషేకం, విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ పవిత్ర కార్యక్రమాన్ని శృంగేరి శ్రీశారదా పీఠం పీఠాధిపతి జగద్గురు శ్రీశ్రీ విధుశేఖర భారతి మహాస్వామి వారి అమృత హస్తములచే గంగమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ నిర్వహించడం విశేషంగా నిలిచింది. భక్తుల జయజయధ్వానాల మధ్య ఆధ్యాత్మిక వాతావరణంలో కార్యక్రమం భక్తిశ్రద్ధలతో సాగింది. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు ఆసం మల్లిఖార్జున రెడ్డి, ఆసం ఆంజనేయుల రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, ఆసం మోహన్ రెడ్డి, ఆసం సురేష్ కుమార్ రెడ్డి, ఆసం రామచంద్రారెడ్డి, ఆసం వెంకటరామిరెడ్డి, ఆసం యోగనందరెడ్డి తదితరులు పాల్గొన్నారు. పునఃప్రారంభోత్సవం సందర్భంగా ఆలయం భక్తులతో కిటకిటలాడింది.

# జలకళ సంచరించుకొన్న గుమ్మసముద్రం చెరువు

**నీటి సంరక్షణలో అన్నమయ్య జిల్లా ఆదర్శం... గుమ్మసముద్రం చెరువును పరిశీలించిన కలెక్టర్**

**మదనపల్లె, జులై 1 ప్రభాతవార్త :**

జలధారతో గుమ్మసముద్రం చెరువు జలకళలాడుతోంది. పూడికలో మునిగిన చెరువుకు పునర్జన్మ అంటూ నీటినిల్వ సామర్థ్యం పెరిగింది. నీటి సంరక్షణలో అన్నమయ్యజిల్లా సరికొత్త అధ్యాయాన్ని సృష్టించింది. జిల్లాలో నీటిసంరక్షణకు ఆదర్శంగా జలధార కార్యక్రమం నిలిచిందంటూ పలువరు పేర్కొన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ బి.కొత్తకోట మండలంలోని గుమ్మసముద్రం చెరువును సందర్శించారు. కలెక్టర్ దూరదృష్టితో సమర్థవంతమైన ప్రణాళిక, నిరంతరం పర్యవేక్షణతో చేపట్టిన జలధార కార్యక్రమంతో జిల్లాలోని వందలాది సాంప్రదాయ నీటి వనరులు పునర్జీవం పొందాయి. దశాబ్దాలుగా పూడికతో నిండిపోయి నీటి ప్రవాహం నిలిచిపోయిన పాత సరపరా కాలువలను పునరుద్ధరించి చెరువులకు మళ్లీ జీవం పోయడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో నీటి విప్లవానికి నాంధి పలికింది. జిల్లాలో అమలు చేసిన జలధార కార్యక్రమం విజయవంతమై విశేష ఫలితాలు సాధించడంతో ఈ వినూత్న కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగింది. గుమ్మసముద్రం చెరువు జలధార కార్యక్రమం సాధించిన ఫలితాలకు ప్రత్యక్షంగా నిలిచింది. గతంలో ఈ చెరువుకు వర్షాలు కురిసిన నీరు చేరకపోవడంతో రైతులు ఇబ్బందులకు గురయ్యేవారు. భూగర్భజలాలు తగ్గిపోవడం వల్ల వ్యవసాయ సాగు సైతం చేసేవారు కాదు ఈ పరిస్థితిని మార్చేందుకు జిల్లా యంత్రాంగం సమగ్ర ప్రణాళిక రూపొందించుకొంది. ఎంఎన్‌ఆర్ ఈజిఎస్ ద్వారా చెరువుకు మరమ్మత్తులు చేపట్టి వర్షపునీరు నేరుగా చెరువులోకి చేరేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకొంది. భూగర్భజాలలు పెరగడంతో రైతుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. గుమ్మసముద్రం చెరువుద్వారా 180 ఎకరాల ఆయుకట్టుకు సాగునీరు అందుతోంది. మరో 90ఎకరాల్లో బోర్‌వెల్ ద్వారా సాగుచేయడం జరుగుతుంది. ప్రజల భాగస్వామ్యంతో జలధార కార్యక్రమం విజయవంతం కావడం పట్ల రాష్ట్రానికే అన్నమయ్యజిల్లా ఆదర్శంగా నిలిచింది.



గుమ్మసముద్రం చెరువును పరిశీలిస్తున్న కలెక్టర్

## నగరవణాన్ని వర్చువల్‌గా ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి

**ముద్దనూరు జూలై01 ప్రభాతవార్త**

ముద్దనూరు అటవీ శాఖ పరిధిలోని జమ్మలమడుగు మండలం పొన్నతోట గ్రామ సమీపంలో సుమారు రూ.1.50 కోట్లతో నిర్మించిన గండికోట నగరవణాన్ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బుధవారం వర్చువల్ విధానంలో ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా పచ్చదనాన్ని పెంపొందించడం, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం కల్పించడం, ప్రజలకు ప్రకృతి ఒడిలో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించడం లక్ష్యంగా ప్రభుత్వం నగరవనాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడుతోందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా అటవీ ప్రాంత అధికారి (ఎఫ్‌ఆర్‌ఓ) ఓబులేష్ మాట్లాడుతూ, గండికోట నగరవణం సందర్శకులకు ప్రకృతి అందాలను ఆస్వాదించేలా తీర్చిదిద్దినట్లు చెప్పారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రొద్దుటూరు అటవీ విభాగ అధికారి (డీఎఫ్‌ఓ) సంకేత్ సునీల్ గరుడ, డిప్యూటీ ఎఫ్‌ఆర్‌ఓ శ్రీనివాసులు, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు, జమ్మలమడుగు మార్కెట్ యార్డు ఛైర్మన్ మల్లికార్జున, అటవీశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## డాక్టర్ సువర్ణను సత్కరించిన మంత్రి




**ప్రొద్దుటూరు జూలై 1 ప్రభాతవార్త**

జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని వైద్యులుగా విశిష్ట సేవలు అందించిన గైనకాలజిస్ట్ సువర్ణను మంత్రి సత్యకుమార్‌యాదవ్ సత్కరించారు. బుధవారం జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఎస్ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన డాక్టర్స్ డే సెలబ్రేషన్స్‌కు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా విశిష్ట సేవలందించిన ప్రముఖ వైద్యులకు ఆయన ఘనంగా సత్కరించారు. అందులో భాగంగా గైనకాలజిస్ట్ డాక్టర్ సువర్ణను మంత్రి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు ఐఎంఏ సభ్యులతో పాటు కడప నంద్యాల కర్నూలు నెల్లూరు తదితర ప్రాంతాలకు చెందిన రైతులు వైద్యాధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యల పరిష్కరించాలి



**కడప కార్పొరేషన్ జూలై 1 ప్రభాతవార్త:**

పీఆర్సీ కమిటీని తక్షణమే నియమించి, మధ్యంతర భృతి (ఐ ఆర్) ప్రకటించాలని, పెండింగ్‌లో ఉన్న డీఏ బకాయిలు, సరెండర్ లీవ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఏపీ జేఏసీ కడప జిల్లా ఛైర్మన్ బి. శ్రీనివాసులు, జిల్లా సెక్రటరీ జనరల్ పి. మహేష్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు బుధవారం కడప ఎమ్మెల్యే ప్రభుత్వ చీఫ్ విప్ మాధవి రెడ్డి, శ్రీనివాసుల రెడ్డిలను జేఏసీ నాయకులు కలిసి వినతి పత్రాన్ని అందించారు.ప్రభుత్వానికి సిఫారసు చేయాలని ఎమ్మెల్యేనీ కోరారు. ఈ సందర్భంగా ఏపీ ఎన్జీవో సంఘం జిల్లా అధ్యక్షులు బి శ్రీనివాసులు మాట్లాడుతూ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల సమస్యలపై పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు, జిల్లా కార్యదర్శి పి. నిత్యపూజయ్య, జిల్లా కోశాధికారి శ్రీనివాసులు, సంయుక్త కార్యదర్శి డి. పద్మనాభరావు, హీరామయ్య, JAC కార్య నిర్వాహక కార్యదర్శి సైలేశ్వర్ రెడ్డి,సిటీ ఉపాధ్యక్షులు కృష్ణ కుమారి, నాల్గవ తరగతి జిల్లా అధ్యక్షులు కాటమయ్య, పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రామమూర్తి నాయుడు ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు పాల్గొన్నారు.

# వర్షాకాలంలో డెంగ్యూ మలేరియా ప్రబలకుండా జాగ్రత్తలు పాటించాలి

**లక్కిరెడ్డిపల్లి జూలై 1 ప్రభాతవార్త**

ఈ వర్షాకాలంలో డెంగ్యూ మలేరియా చికెన్ గున్య వంటి వ్యాధుల ప్రబలకుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలని కమ్యూనిటీ ఆసుపత్రి సూపరిండెంట్ ఎన్ఎస్ ప్రసాద్ పేర్కొన్నారు. డెంగ్యూ వ్యతిరేక మాస ఉత్సవంలో కార్యక్రమంలో భాగంగా బుధవారం స్థానిక కమ్యూనిటీ ఆసుపత్రి నుంచి తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ ఈ వర్షాకాలంలో మురికినీరు నిలవకుండా పరిసరాలను పరిశుభ్రత చేసుకోవాలన్నారు. దోమల వల్ల వచ్చే ప్రమాదకరమైన వైరల్ జ్వరం వస్తుందని దీనివల్ల ఒళ్ళు నొప్పులు ప్లేట్ లెట్స్ రక్త కణాలు తగ్గడం వాంతులు ఎముకలు నొప్పులు కారం శరీరంపై ఎర్ర దద్దర్లు ఉంటాయన్నారు కాకుండా నివారణ చర్యలు చేపట్టాలన్నారు. స్వచ్ఛమైన నిల్వ ఉన్న నీటిలో మాత్రమే ఈ దోమలు పెరుగుతాయని కూలర్లు కొబ్బరి చిప్పలు పాత టైర్లు కుండీలలో నిలువ ఉండే నీరు వీటిని తొలగించాలన్నారు శరీరం త్వరగా కోలుకోవాలంటే పండ్ల రసాలు కొబ్బరినీరు మంచినీరు పుష్కలంగా త్రాగాలన్నారు అలాగే బొప్పాయి ఆకు రసం కివి పండ్లు దానిమ్మ తీసుకోవాలన్నారు మలేరియా డెంగ్యూ చికెన్ గున్యా మెదడు బాబు బోదకాలు వంటి వ్యాధులు లక్షణాలు ఉన్న వెంటనే ఆసుపత్రికి సంప్రదించి చికిత్సలు చేయించుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్లు చక్రవర్తి శివప్రసాద్ ప్రభావతి సభ్యులు అధికారి జయరామయ్య కే.వి సూపర్వైజర్ హరి ఆరోగ్య కార్యకర్త రాజేంద్రప్రసాద్ ఆరోగ్య మిత్ర శ్రీనివాసులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



డింగుపై ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యులు

# బీసీలు అంటే బ్యాక్ బోన్ క్లాసెస్

**నందలూరు, జూలై 1 ప్రభాతవార్త**

బీసీ అంటే బ్యాక్ వర్డ్ క్లాసెస్ కాదని, బ్యాక్ బోన్ క్లాసెస్ అని, వీరు సమాజానికి వెన్నెముక లాంటివారని అలాంటి క్యాస్ట్‌కు ఎల్లప్పుడూ అండదండలు అందించే ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు. బుధవారం సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాణ్యమైన విద్యకు చిరునామా మహాత్మ జ్యోతిరావు పూలే పాఠశాలలు అన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీతో పాటు ఇటీవల రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు చమర్తి అభినందనలు తెలియజేశారు.



## వైద్యులను గౌరవించడం సమాజ బాధ్యత



**వేంపల్లె జూలై 01 ప్రభాతవార్త**

సమాజానికి వైద్యులు అందిస్తున్న అమూల్యమైన సేవలను గుర్తించి గౌరవించడం సమాజ బాధ్యత అని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డా.తులసిరెడ్డి అన్నారు. బుధవారం జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా స్థానిక వైద్యుడు డా.ఎస్ఎఫ్ బాషా ని శాలువతో ఘనంగా సత్కరించారు. అనంతరం తులసిరెడ్డి మాట్లాడుతూ గత 48 ఏళ్లుగా డా.ఎస్ఎఫ్ బాషా ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తులసిరెడ్డి సతీమణి అలివేలమ్మ, కాంగ్రెస్ నాయకులు రామకృష్ణారెడ్డి, సుబ్రమణ్యం, ధృవకుమార్ రెడ్డి, అమర్, ఉత్తన్న, బద్రీ, నాని పాల్గొన్నారు.

## డెంగీ నివారణ మాసోత్సవంలో భాగంగా ర్యాలీ



**సుండుపల్లె, జులై 01,ప్రభాతవార్త :**

ప్రతి సంవత్సరం డెంగీ నివారణ మాసోత్సవం జులై 1 నుండి 31.వరకు జరుపుకొంటాం. ఇందులో భాగంగా డెంగీ నివారణ ర్యాలీ మరియు అవగాహనాన డాక్టర్ శేఖర్ రెడ్డి మరియు డాక్టర్ రూబీనా ఆధ్వర్యంలో జరిగినది. డాక్టర్ మాట్లాడుతూ జులై నెలనుండి వర్షాలు పడే అవకాశంఉంది అందువలన డెంగీ జ్వరాలు వచ్చే అవకాశం ఉంది. రాకుండా తీసుకొనే జాగ్రత్తలు లో భాగంగా కూలర్లు, పూల కుండీలు, పాత టైర్లు, టెంకాయ చిప్పలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలనియు,ప్రతి ఒక్కరు దోమతేరాలు వాడాలనియు మరియు ఈ లక్షణాలు ఉంటే డెంగీ గా అనుమానించి వైద్యము తీసుకోవలెనని తెలియజేసారు. ఆకస్మిక జ్వరం 105 డిగ్రీ లు తలనొప్పి, ఎముకలనొప్పి, ఒంటి దద్దర్లు కండారలనొప్పి ఉంటే డెంగీగా గుర్తించలన్నారు. ఈ కార్యక్రమంలో ఏంపిహెచ్ఇఒ వీర నారాయణ, హెచ్ఇ సుగుణమ్మ, సిహెచ్ఒలు, ల్యాబ్ టెక్నీషియాన్ శీను నాయక్ మరియు హెల్త్ అసిస్టెంట్స్ గంగాధర్ మరియు రహంతుల్లా పాల్గొన్నారు,

# ఎన్టీఆర్ భరోసాతో పేదలకు కొండంత అండ : ఎమ్మెల్యే

**పీలేరు జూలై 1 ప్రభాతవార్త:**

పీలేరు నియోజకవర్గం కలికిరి మండలం గుట్టపాలెం గ్రామం కస్పాలో బుధవారం ఉదయం 6 గంటల నుండే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి స్వయంగా పాల్గొని, లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం. అందుకే చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ఒకటో తేదీ ఉదయాన్నే ప్రతి అర్హుడి చేతికి పెన్షన్ అందాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఆ ఆదేశాల మేరకు ఉదయం 6 గంటలకే మీ ముందుకు వచ్చానని అన్నారు. వైసీపీ హయాంలో పెన్షన్ల కోసం అవ్వాతాతలు పడ్డ కష్టాలు అన్నీ ఇన్నీ కావు. క్యూలైన్లలో నిలబడి, ఆఫీసుల చుట్టూ తిరిగి అవమానాలు పడ్డారు. కానీ మన ప్రభుత్వం ఆ బాధలకు శాశ్వతంగా ముగింపు పలికింది. ఇప్పుడు ఎలాంటి కోతలు, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా మీ ఇంటి వద్దకే పెన్షన్ వస్తోందని తెలిపారు. ఎన్టీఆర్ భరోసా ద్వారా వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు ..4వేల నుండి ..15వేల వరకు అందిస్తున్నాం. ఇది కేవలం డబ్బు కాదు, పేదల ఆత్మగౌరవం. మీ చిరునవ్వే మాకు బలం. ప్రతి పేదవాడి కంట్లో ఆనందం చూడడమే మా లక్ష్యమని పేర్కొన్నారు. అనంతరం వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులతో ఎమ్మెల్యే ఆప్యాయంగా మాట్లాడి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, నల్లారి అభిమానులు మండల అధికారులు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



పెన్షన్ల పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి

## డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవాలు



**సిద్ధవటం జూలై 1 ప్రభాతవార్త**

సిద్ధవటం మండలం పొన్నవోలు కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కడపయపల్లె ప్రభుత్వం గ్రామం నందు వైద్యురాలు పి రంగలక్ష్మి ఆధ్వర్యంలో డెంగ్యూ వ్యతిరేక మాసోఉత్సవాలు జరగడమైనది ఈ కార్యక్రమంలో వైద్యురాలు రంగలక్ష్మి మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధి పట్ల గ్రామ ప్రజలు అందరూ జాగ్రత్తగా ఉండాలని మీ ఇంటి చుట్టూ మీ గ్రామ పరిసరాల చుట్టూ నీటి నిలువలు లేకుండా చూసుకోవాలని ప్రతి ఒక్కరూ ప్రతి శుక్రవారం డ్రైడే ఫ్రైడే తప్పకుండా పాటించాలని అలా చేయడం వల్ల దోమలు అభివృద్ధి చెందకుండా ఉంటాయని ప్రతి ఒక్కరూ తమ బాధ్యతతో గ్రామం మంచి కొరకు పాటుపడాలని తెలిపారు. రాబోయేది వర్షాకాలం కనుక మీ ఇంటి చుట్టుపక్కల నీటి నిలువలు లేకుండా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్స్ మోలాలి శారదా దేవి హెల్త్ అసిస్టెంట్ వెంకటసుబ్బయ్య ఆరోగ్య కార్యకర్త ఉమామహేశ్వరి ఆశ ఆరోగ్యమ్మ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వాసవి అమ్మవారిని దర్శించుకున్న శృంగేరి పీఠాధిపతి



**ప్రొద్దుటూరు అర్బన్ జూలై 1 ప్రభాత వార్త**

శృంగేరి పీఠాధిపతి అయిన జగద్గురు శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతి మహాస్వామి వారు ఆర్యవైశ్య సభ ఆహ్వానం మేరకు బుధవారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవిని దర్శించుకుని కుంకుమ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమల నందు ఆర్యవైశ్య సభ అధ్యక్షులు బుశెట్టి రామ్మోహన్ రావు, ఉపాధ్యక్షులు జొన్నలగడ్డ రవీంద్ర బాబు,కార్యదర్శి మురికి నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శి మల్లంకొండ ప్రతాప్,కోశాధికారి జాలాది పరమేష్,ఆర్యవైశ్య సభ కార్యవర్గ సభ్యులు,భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# బద్వేలు నగరవనం ప్రారంభం



**బద్వేలు, జూలై 1, ప్రభాతవార్త**

పట్టణ ప్రజలకు ప్రకృతి సోయగాలను చేరువ చేస్తూ ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖ ఆధ్వర్యంలో అభివృద్ధి చేసిన నగరవనం బుధవారం ప్రారంభమైంది. ఆర్డీవో చంద్రమోహన్, డీసీసీబీ ఛైర్మన్ సూర్యనారాయణ రెడ్డి, వైఎస్సార్ జిల్లా అటవీ అధికారి (డీఎఫ్‌ఓ) రాజశేఖర్ బాబు నగరవనాన్ని ప్రజలకు అంకితం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పట్టణ ప్రాంతాల్లో పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజలకు ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించడంలో నగరవనాలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. నగరవనంలో ఆధునిక క్యాంటీన్, ఆర్‌వో తాగునీటి సౌకర్యం, ఋషివనం, నక్షత్రవనం, చిన్నారుల కోసం ప్లే జోన్, పచ్చిక బయళ్లు, వన్యప్రాణుల ప్రతిరూపాలతో వైల్డ్‌లైఫ్ పార్క్, పగోడాలు, ట్రెక్కింగ్ ట్రాక్, నర్సరీతో పాటు వివిధ రకాల మొక్కలు, వనాలను ఏర్పాటు చేశారు. కుటుంబ సమేతంగా సందర్శించేందుకు, విద్యార్థులకు ప్రకృతిపై అవగాహన పెంపొందించేందుకు ఈ నగరవనం ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు. జిల్లా అటవీ అధికారి రాజశేఖర్ బాబు మార్గదర్శకత్వంలో నగరవనాన్ని అత్యాధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. అలాగే మాజీ జిల్లా అటవీ అధికారి వినీత్ కుమార్ (ఐఎఫ్ఎస్) దూరదృష్టి, ప్రణాళిక, పర్యవేక్షణ ఈ ప్రాజెక్టు విజయానికి ఎంతో దోహదపడినట్లు కొనియాడారు. కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ నయీమ్ అలీ, అటవీ శాఖ అధికారులు, సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, విద్యార్థులు, ప్రకృతి ప్రేమికులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## నిఘా నేత్రాలతో నేరాలను నియంత్రిస్తాం



**రాజుపాలెం, జులై 1, ప్రభాతవార్త.**

రాజుపాలెం పోలీస్ స్టేషన్ లో బుధవారం అంతర్రాష్ట్ర దొంగల ముఠా సభ్యులను అరెస్టు చేసి విలేకరుల సమావేశం నిర్వహించిన ప్రొద్దుటూరు ఏఎస్పీ విభూ కృష్ణ మాట్లాడుతూ నేరాలను నియంత్రించుటకు ప్రస్తుత సాంకేతిక విధానాలను అవలంబించి నిఘా నేత్రాలు ఏర్పాటు చేసి వాటి ద్వారా నేరాలకు అడ్డుకట్ట వేస్తామని తెలుపుతూ రాజుపాలెం పోలీస్ స్టేషన్ లో డ్రోన్ కెమెరా నిర్వహణ దాని ఫలితం వివరించారు. ఈ డ్రోన్ కెమెరా ద్వారా ఐదు కిలోమీటర్ల పరిధిలో లో ఎక్కడ ఏ నేరాలు జరిగిన గుర్తించి నియంత్రిస్తామని ఆయన తెలిపారు. ప్రొద్దుటూరు డివిజన్ కు 400 సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు వాటిలో రూరల్ ప్రాంతాలకు 150 సీసీ కెమెరాలు అమరుస్తామని వాటి ద్వారా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారి పైన నేరాలకు ఘోరాలకు అలవాటు పడిన వారి పైన నిఘా ఉంచి నేరాలు అదుపు చేస్తామన్నారు. పోలీస్ స్టేషన్లోని డ్రోన్ కెమెరా పనితీరును ఆయన స్వయంగా పరిశీలించారు. రూరల్ సిఐ నాగభూషణం మాట్లాడుతూ ఈ డ్రోన్ కెమెరాను కొర్రపాడు, పగిడాల గ్రామాల కావలి సంఘాల నిధులతో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రణయ్ కుమార్ రెడ్డి, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యతో పాటు భారతీయ సంస్కృతి, నైతిక విలువలను విద్యార్థుల్లో పెంపొందించాలి

**ప్రొద్దుటూరు అర్బన్, జులై 1, ప్రభాతవార్త**

నాణ్యమైన విద్యతో పాటు భారతీయ సంస్కృతి, నైతిక విలువలను విద్యార్థుల్లో పెం పొందించడమే లక్ష్యంగా శ్రీ కంచి కామకోటి పీఠం ఆధ్వర్యంలోని శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి విశ్వవిద్యాలయం ప్రవేశాలపై అవగాహన నిర్వహించారు. శ్రీ కంచి కామకోటి పీఠం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 1993లో స్థాపితమైన ఈ విశ్వవిద్యాలయం విద్యతో పాటు భారతీయ సంప్రదాయాలు, సంస్కృతి, నైతిక విలువలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని యూనివర్సిటీ ప్రతినిధులు వివరించారు. ఇంటర్మీడియట్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రత్యేక స్కాలర్‌షిప్‌లు అందిస్తున్నట్లు వెల్లడించారు. విద్యార్థులను చెడు అలవాట్లకు దూరంగా ఉంచుతూ విలువలతో కూడిన విద్యను అందించడమే తమ ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అనుగుణంగా ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రవేశాల కౌన్సెలింగ్ కార్యక్రమం ప్రొద్దుటూరులో నిర్వహించినట్లు పేర్కొన్నారు. వివరాల కోసం 96290 01144, 98496 58030 నంబర్లను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వంగల నారాయణరెడ్డి మాట్లాడుతూ ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు, యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ముళ్లపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులకు సన్మానం

**రాజంపేట, జూలై 1 ప్రభాతవార్త**

ప్రార్థించే పెదవుల కన్నా పని చేసే చేతులు మిన్న అని, ప్రతిరోజు రోగులకు వైద్య సేవలు అందించే వైద్య వృత్తి ఎంతో పవిత్రమని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు తరిగోపుల లక్ష్మీనారాయణ అన్నారు. బుధవారం డాక్టర్స్ డే.సందర్భంగా స్థానిక లయన్స్ క్లబ్ లో సమాజానికి చక్కటి సేవ చేస్తున్న రాజంపేట లోని ప్రముఖ దంత వైద్యుడు డాక్టర్ దగ్గుపాటి నవీన్ కుమార్, పిల్లల వైద్యులు జి.వి.సుబ్బారెడ్డి లను లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ లక్ష్మీపురం వెంకటసుబ్బయ్య, కోశాధికారి రాజశేఖర్ నాయక్, శ్రీశైలం దేవస్థానం చైర్మన్, లయన్స్ క్లబ్ మెంబర్ పోతుగుంట రమేష్ నాయుడు, రామచంద్ర రాజు, ఎస్.నాసరుద్దీన్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సింగం శెట్టి కృష్ణ కుమార్, మద్దిపట్ల రామ కృష్ణ, పెనిగలపాటి చంద్ర, ఎస్.అబ్దుల్లా, వెంకట సుబ్బయ్య నాయుడు, సంగరాజు నరసింహ రాజు, పిడికిటి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.సన్మాన గ్రహీతలు డాక్టర్లు దగ్గుపాటి నవీన్ కుమార్,డాక్టర్ జి.వి.సుబ్బారెడ్డి లు మాట్లాడుతూ తమకు లయన్స్ క్లబ్ సన్మానం చేసినందున సమాజం పట్ల తమకు మరింత బాధ్యత పెరిగిందని భవిష్యత్తులో తాము మరిన్ని సేవలు ప్రజలకు అందిస్తామన్నారు.

## గ్రామీణులకు కల్పతరువు వికసిత్ భారత్‌జి రామ్ జి

**దువ్వూరు, జూలై 01, ప్రభాతవార్త:**



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జూలై 1నుండి అమలు చేస్తున్న వికసిత్ భారత్‌జి రామ్ జి పథకం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి మేలు చేస్తుందని ఎంపీడీవో సుబ్బారెడ్డి అన్నారు. సోమవారం వికసిత్ భారత్ జి రామ్ జి పథకం ప్రారంభోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన దువ్వూరులో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో జరుగుతున్న లోటుపాట్లను సరిదిద్ది గ్రామీణ ఆస్తుల కల్పనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా ఈ పథకాన్ని తీసుకొచ్చారన్నారు. ఈ చట్టంతో గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని, నిధుల దుర్వినియోగం కూడా తగ్గి ప్రజలకు జవాబుదారితనాన్ని పెంచుతుంది అన్నారు. ఈ చట్టం ద్వారా 125 రోజుల వేతన ఉపాధికి హామీ లభిస్తుందని, శక్తివంతమైన నిరుద్యోగ భృతి ఏర్పాటు అవుతుందని, నిర్ణీత సమయంలో చెల్లింపులు ఉంటాయని అలాగే ఆలస్యానికి కూడా పరిహారం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ లక్ష్మీనారాయణ, ఈఓపిఆర్డి హరికృష్ణ, ఏఈ రామ్మోహన్, డిప్యూటీ ఎంపీడీవో వెంకట రమణారెడ్డి, ప్రజలు పాల్గొన్నారు.

## మౌలిక వసతుల కోసం స్థలం కేటాయించాలి

**మైదుకూరు, జులై 01, ప్రభాతవార్త:**

గంజికుంట ఎల్లమ్మ తల్లి భక్తులకు మౌలిక వసతుల కల్పన కోసం ప్రభుత్వ స్థలం కేటాయించాలని రైతు సేవా సమితి కడప జిల్లా అధ్యక్షుడు ఏవి.రమణ ఆధ్వర్యంలో భక్తుల బృందం బద్వేల్ ఆర్డీవో చంద్రమోహన్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు.కడప జిల్లా మైదుకూరు మండలం గంజికుంట పంచాయతీ పరిధిలోని సర్వే నెంబర్ 802లో ఉన్న ఎల్లమ్మ తల్లి ఆలయానికి ప్రతి శుక్ర, శనివారం రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి వందల మంది భక్తులు తరలివస్తున్నారు. ఇక్కడ నిత్యాన్నదానం కూడా జరుగుతోంది. భక్తుల రద్దీ దృష్ట్యా మౌలిక వసతుల కల్పనకు స్థలం కేటాయించాలని కోరారు. బుధవారం ఉదయం 11 గంటల సమయంలో ఆర్డీవో కార్యాలయంలో కలవడం జరిగింది, పలువురు ఆర్డీవో గారితో మాట్లాడుతూ ఎల్లమ్మ తల్లి గుడి వద్దకు వచ్చి స్థలం పరిశీలించి సమస్య పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన ఆర్డీవో చంద్రమోహన్, పది రోజుల్లో సమస్య ఉన్న ప్రాంతానికి వచ్చి స్థలాన్ని పరిశీలించి సమస్య పరిష్కారానికి ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారని ఏవి.రమణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోను కలిసిన వారిలో ఎల్లమ్మ తల్లి భక్తులు రాజాల మనోహర్, రాజాల రామచంద్రుడు, కొత్తపల్లె పుల్లయ్య, తమ్మిశెట్టి వెంకటసుబ్బయ్య తదితరులు ఉన్నారు.









